Follow: @ANNTELUGU
08-01-2025

ANN తెలుగు

# మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 38 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




## మోగిన ఢిల్లీ ఎన్నికల నగారా

అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన ఈసీ

ఫిబ్రవరి 5న పోలింగ్.. 8న కౌంటింగ్

వివరాలు 7లో

పొలిటిక్స్

### కేటీఆర్ జైలుకు వెళ్ళక తప్పదు

- నిజామాబాద్ ఎంపీ అరవింద్
- ఏ జైలుకు వెళ్తారో కేటీఆర్ నిర్ణయించుకోవాలి



02

### కేటీఆర్ ఈ కేసును ఎదుర్కోవాల్సిందే


- మంత్రి జూపల్లి కృష్ణారావు
- బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయింది
- మళ్లీ అధికారంలోకి రావడం కల
- తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ శ్రీరామ రక్ష



03

### రేవంత్ రెడ్డి చేసే అబద్ధపు ప్రచారాలు నిలబడవు

- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి
- కేటీఆర్‌పై ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు విశ్వసించరని వ్యాఖ్య



03

# కొట్టుకున్నారు

**స్టేట్ ఆఫీసులు.. షేక్** **బీజేపీ x యూత్ కాంగ్రెస్**

కర్రలు, రాళ్ళతో డిష్యూం.. డిష్యూం.. గాంధీభవన్‌పై బీజేపీ అటాక్

బారికేడ్లు తొలగించి గాంధీభవన్ వైపు బీజేపీ నేతల పరుగులు

కాంగ్రెస్ ఆఫీస్ పై రాళ్ళదాడి.. బీజేపీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

ఉద్రిక్తంగా యూత్ కాంగ్రెస్ బీజేపీ ఆఫీస్ ముట్టడి.. కర్రలతో పరస్పర దాడులు

ప్రియాంక గాంధీపై ఢిల్లీ బీజేపీ నేత రమేశ్ బిదూరీ చేసిన వ్యాఖ్యలకు నిరసన

బీజేపీ తలుచుకుంటే రోడ్లమీద తిరగలేరు కిషన్ రెడ్డి హెచ్చరిక

గాంధీభవన్‌ను తగలబెడతాం.. కేంద్రమంత్రి బండి సంజయ్

గాంధీభవన్‌పై బీజేపీ దాడిని ఖండించిన టీపీసీసీ చీఫ్



**హైదరాబాద్, మహా :** స్టేట్ ఆఫీసులు షేక్ అయ్యాయి. ప్రియాంకగాంధీపై బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి స్టేట్ ఆఫీస్ ముట్టడికి వెళ్ళిన యూత్ కాంగ్రెస్ నేతలపై.. బీజేపీ కార్యకర్తలు కర్రలతో దాడిచేయడంతో ప్రతిగా కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్ళురువ్వారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మా ఆఫీస్ పైనే దాడికొస్తారా అంటూ బీజేపీ కార్యకర్తలు గాంధీభవన్ పైకి దూసుకురాగా, రాళ్ళు రువ్వుకున్నారు. ఇరుపార్టీల కార్యకర్తల ఘర్షణలు, అగ్నికి ఆజ్యం పోసేలా నేతల రెచ్చగొట్టే ప్రకటనలతో ఒక్కసారిగా హైద్రాబాద్ లో ఉద్రిక్తత నెలకొంది. ఇరుపార్టీల కార్యకర్తలు కొట్టుకోవడంతో.. ఓ దశలో రెండు పార్టీల స్టేట్ కార్యాలయాలు షేక్ కాగా, కార్యాలయాలు మూసేసి.. పోలీసులు బారికేడ్లు ఏర్పాటుచేశారు. హైదరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ గాంధీభవన్ ముట్టడికి బీజేపీ నాయకులు ప్రయత్నించారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

మిగతా 2లో



# కేటీఆర్‌కు.. దెబ్బ మీద దెబ్బ

**ఒకేరోజు.. నాలుగు షాక్‌లు**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఒకేరోజు దెబ్బమీద దెబ్బ పడింది. ఏకకాలంలో నాలుగు వైపులా సమస్యలు ముసురుకున్నాయి. ఎసిబి నమోదుచేసిన కేసుపై కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ కొట్టివేయడమే కాకుండా హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మరోవైపు కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు వినాలంటూ కేవియట్ దాఖలు చేసింది. ఇక హైకోర్టు విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో దూకుడు పెంచిన ఎసిబి తెలంగాణ, ఎపిలలోని గ్రీన్ కో, గ్రీన్ కో అనుబంధ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించింది. ఈనెల 9న కేటీఆర్ ఎసిబి విచారణకు హాజరుకావాల్సి ఉండగా, 16న విచారణకు రావాలంటూ ఈడి కూడా నోటీసు జారీచేసింది. హైకోర్టు గ్రీన్ సిగ్నల్ నేపథ్యంలో ఏ క్షణమైనా కేటీఆర్ ను అరెస్ట్ చేసే అవకాశముండగా, సుప్రీంకోర్టు నిర్ణయంపైనే కేటీఆర్ భవితవ్యం ఆధారపడి ఉంది.

- మహా, హైదరాబాద్

క్వాష్ పిటీషన్ డిస్మిస్ హైకోర్టు.. కేటీఆర్ హద్దులు దాటారు.. నిధుల దుర్వినియోగం జరిగింది హైకోర్టు

ప్రజాధనానికి మంత్రులు ట్రస్టీలుగా పనిచేయరన్న కేటీఆర్ న్యాయవాది

తీవ్రంగా విభేదించిన ఉన్నత న్యాయస్థానం.. ఇక ఏ క్షణమైనా కేటీఆర్ ను అరెస్ట్ చేసే అవకాశం

దూకుడుపెంచిన ఎసిబి.. గ్రీన్ కో అనుబంధ కార్యాలయాల్లో తనిఖీలు

9న విచారణకు రావాలని కేటీఆర్ కు నోటీస్.. సుప్రీంకోర్టులో ప్రభుత్వ కేవియట్

మరోవైపు రంగంలోకి ఈడి .. 16న విచారణకు రావాలని కేటీఆర్ కు నోటీసు

02

### కేటీఆర్ తప్పు చేయకపోతే కోర్టుకు ఎందుకు వెళ్లారు?

- బాంబులు పేలడం మొదలైంది
- కేసులు.. విచారణలు అన్నీ బీఆర్ఎస్ కోరితేనే జరుగుతున్నాయి
- కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. అందులో హరీష్ ఉంటారు
- కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలే
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సెటైర్లు

02

### లొట్టపీసు కేసయితే..భయమెందుకు కేటీఆర్?

- నిర్దోషివయితే.. నిరూపించుకో..
- బీజేపీ కీలక నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు

03

## నన్ను ఉరితీసినట్లు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు

అర పైసా అవినీతి కూడా జరగలేదు

ఇది పసలేని లొట్టపీసు కేసే

ఫార్ములా-ఈ కాదు ఫార్మర్స్ పై చర్చకు రా..

సీఎం రేవంత్‌కి కేటీఆర్ సవాల్

సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తా



03

**కేటీఆర్, హరీష్ రావు, కవిత అత్యవసర భేటీ** 03



03

## ఏఎన్ఎన్.. ప్రజల పక్షపాతి

వరంగల్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క

### స్థానిక ఎన్నికలపై బిగ్ ట్విస్ట్

## మే దాకా నో ఎలక్షన్?

## సమ్మర్‌లో సమరం

**హైదరాబాద్, మహా :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరగడం కష్టమేనన్న అభిప్రాయం ఉన్నతస్థాయి వర్గాల్లో వినబడుతోంది. ఇప్పటికిపుడు ఎన్నికలు జరిగే అవకాశాలు లేవని, మే లేదా జూన్ లో నిర్వహించే యోచనను తాజాగా సర్కారు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగుతాయని నేతలు చెబుతున్నా.. ఉన్నతస్థాయిలో అంత సానుకూలత, సీరియస్ నెస్ లేదన్న అభిప్రాయం ఉంది. రైతు భరోసా, ఇతర పథకాల అమలు తరువాత అంటే ఫిబ్రవరి మొదటివారంలో కాంగ్రెస్ సర్కార్ ఎన్నికలకు వెళ్లాలని మొదట ప్లాన్ చేసింది. కానీ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల అంశం వల్ల ఎన్నికలు మే లేదా జూన్ లో జరగవచ్చు అని తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని




అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ప్రస్తుతం గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు 22 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉంది. అయితే ఇచ్చిన హామీ మేరకు 42 శాతానికి పెంచితే రిజర్వేషన్లు 50 శాతానికి మించుతాయి.

మిగతా 2లో

## మార్చి నెలాఖరుకు మెట్రోల డీపీఆర్‌లు పూర్తి చేయాలి

- శామీర్ పేట్-మేడ్చల్ మెట్రోల ప్రారంభంలో భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలి
- హెచ్‌జీసీఎల్ కింద రేడియల్ రోడ్ల నిర్మాణం
- మెట్రో ఎలివేటెడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మహా :** ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించిన సమగ్ర వివరణాత్మక ప్రణాళికలు (డీపీఆర్ లు) మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్ లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది ఏప్రిల్ నెలాఖరుకు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు.

మిగతా 2లో



# కేటీఆర్‌కు.. దెబ్బ మీద దెబ్బ



## ఒకేరోజు.. నాలుగు షాక్‌లు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఒకేరోజు దెబ్బమీద దెబ్బ పడింది. ఏకకాలంలో నాలుగు వైపులా సమస్యలు ముసురుకున్నాయి. ఎసిబి నమోదుచేసిన కేసుపై కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ కొట్టివేయడమే కాకుండా హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మరోవైపు కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు వినాలంటూ కేవియట్ దాఖలు చేసింది. ఇక హైకోర్టు విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో దూకుడు పెంచిన ఎసిబి తెలంగాణ, ఎపిలలోని గ్రీన్ కో, గ్రీన్ కో అనుబంధ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించింది. ఈనెల 9న కేటీఆర్ ఎసిబి విచారణకు హాజరుకావాల్సి ఉండగా, 16న విచారణకు రావాలంటూ ఈడి కూడా నోటీసు జారీచేసింది. హైకోర్టు గ్రీన్ సిగ్నల్ నేపథ్యంలో ఏ క్షణమైనా కేటీఆర్ ను అరెస్ట్ చేసే అవకాశముండగా, సుప్రీంకోర్టు నిర్ణయంపైనే కేటీఆర్ భవితవ్యం ఆధారపడి ఉంది.

- మహా, హైదరాబాద్

క్వాష్ పిటీషన్ డిస్మిస్ హైకోర్టు.. కేటీఆర్ హద్దులు దాటారు.. నిధుల దుర్వినియోగం జరిగింది హైకోర్టు

ప్రజాధనానికి మంత్రులు ట్రస్టీలుగా పనిచేయరన్న కేటీఆర్ న్యాయవాది

తీవ్రంగా విభేదించిన ఉన్నత న్యాయస్థానం.. ఇక ఏ క్షణమైనా కేటీఆర్ ను అరెస్ట్ చేసే అవకాశం

దూకుడుపెంచిన ఎసిబి.. గ్రీన్ కో అనుబంధ కార్యాలయాల్లో తనిఖీలు

9న విచారణకు రావాలని కేటీఆర్ కు నోటీస్.. సుప్రీంకోర్టులో ప్రభుత్వ కేవియట్

మరోవైపు రంగంలోకి ఈడి .. 16న విచారణకు రావాలని కేటీఆర్ కు నోటీసు

ఈ ఫార్ములా కార్ రేస్ వ్యవహారంలో హెచ్ ఎం డి ఎ పరిధికి మించి డబ్బు బదిలీ చేసిందని హైకోర్టు అభిప్రాయపడింది.. కేబినెట్ ఆమోదం లేని లావాదేవీలపై విచారణ జరగాలని హైకోర్టు సూచించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేసిన నేపథ్యంలో జడ్జి లక్ష్మణ్ తన ఆర్డర్ కాపీలో సంచలన అంశాలు ప్రస్తావించారు. కేటీఆర్ ఆదేశాలతోనే చెల్లింపులు జరిగాయని అంటున్నారని, చెల్లింపులతో ఎవరు లబ్ధి పొందారో తెలియాలని హైకోర్టు అభిప్రాయపడింది. ఫార్ములా ఈరేస్ కేసు విచారణకు తగిన సమయం ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుపై ఏసీబీ ఆధారాలు సేకరించాలని, ఫార్ములా ఈరేస్ కేసులో మేం ఇప్పుడే జోక్యం చేసుకోమని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. ఈరేస్ వ్యవహారంలో ఏం జరిగిందో దర్యాప్తులో తేలుతుందని, ఈ తీర్పు కేటీఆర్ క్వాష్ పిటిషన్‌కు మాత్రమే వర్తిస్తుందని హైకోర్టు వెల్లడించింది. నాట్ టు అరెస్ట్ ఉత్తర్వులు కేటీఆర్ న్యాయవాది కోరగా, ఈ సమయంలో అలాంటి ఉత్తర్వులివ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది.

### 9న విచారణకు రావాలన్న ఏసీబీ

అటు ఏసీబీ కూడా ఈనెల 9న విచారణను రావాలని కేటీఆర్కు నిన్న నోటీసులు జారీచేసింది. మరోవైపు హైకోర్టు తీర్పుపై కేటీఆర్ తన లీగల్ టీమ్‌తో చర్చించారు. ఈ తీర్పుపై ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నట్లు సమాచారం.

### ఏసీబీ దూకుడు.. ఏకకాలంలో తనిఖీలు

ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో గతంలో స్పాన్సర్‌గా ఉన్న గ్రీన్కో అనుబంధ సంస్థల్లో అవినీతి నిరోధక శాఖ ఆకస్మిక తనిఖీలు జరిగాయి. హైకోర్టులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేయడంతో ఏసీబీ దూకుడు పెంచింది. ఇందులో భాగంగానే మాదాపూర్‌లోని ఏస్ నెక్స్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో సోదాలకు దిగింది. దీంతో పాటు విజయవాడ, మచిలీపట్నంలోనూ తనిఖీలు చేపట్టింది. ఫార్ములా ఈ రేసుకు సంబంధించి ఒప్పంద పత్రాలు, లావాదేవీలు సహా ఇతర డాక్యుమెంట్లను అధికారులు పరిశీలిస్తున్నారు. తమకు నష్టం జరిగిందంటూ ఫార్ములా ఈ రేసు నుంచి గ్రీన్కో తప్పుకుంది. అయితే ఒప్పందం అమలులో ఉన్నప్పటికీ స్పాన్సర్‌షిప్ నుంచి అర్ధాంతరంగా గ్రీన్‌కో అనుబంధ సంస్థలు వైదొలిగినప్పుడు అందుకు కారణాలపై సంబంధిత సంస్థను ప్రభుత్వం ప్రశ్నించాలి. అవసరమైతే చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలి. కానీ అప్పటి ప్రభుత్వం ఇవేమీ చేయకపోగా తానే రేసు నిర్వహణ బాధ్యతను తీసుకుంది. ఈ క్రమంలో వస్తున్న ఆరోపణల్లో నిజానిజాలపై ఏసీబీ ఆరా తీస్తుంది.

### క్వాష్ డిస్మిస్.. తీర్పు కాపీలో కీలకాంశాలివే...

- కేటీఆర్ నిధులు దుర్వినియోగం చేశారు.
- అధికార దుర్వినియోగం జరిగింది
- నిబంధనలకు విరుద్ధంగా నిధులు బదిలీ
- రాష్ట్ర ఖజానాకు నష్టం జరిగింది.
- కేబినెట్ ఆమోదం లేని లావాదేవీలపై విచారణ జరగాలి
- కేటీఆర్ ఆదేశాలతోనే బదిలీ జరిగిందంటున్నారు.
- చెల్లింపులతో ఎవరు లబ్ధి పొందారన్నది తెలియాలి
- ఒప్పంద సంస్థలకే లబ్ధి చేకూర్చారు
- ఎఫ్ఐ ఆర్ ను కొట్టేసేది కొన్ని సందర్భాల్లోనే దర్యాప్తు అన్యాయంగా ఉంటేనే అది సాధ్యం
- పోలీస్ అధికారాలను హరించలేం
- ఏసీబీ ఆరోపణలపై మేం విచారణ చేయాలనుకోవడం లేదు.
- ప్రజా ధనానికి మంత్రులు ట్రస్టీలుగా పనిచేయరన్న కేటీఆర్ న్యాయవాది
- తీవ్రంగా విభేదించిన ఉన్నత న్యాయస్థానం
- ప్రభుత్వ ఆస్తులకు మంత్రులు బాధ్యులుగా ఉండాలని వ్యాఖ్య
- పలు కేసుల్లో సుప్రీమ్ తీర్పులను పేర్కొన్న న్యాయమూర్తి
- ఉత్తమ పాలన అందించే బాధ్యత మంత్రిపైనే ఉంటుందని స్పష్టీకరణ

### ఎలక్టోరల్ బాండ్ల రూపంలో

అలాగే 2022 అక్టోబరులో రేసు నిర్వహణకు ఒప్పందం కుదిరితే అదే ఏడాది ఏప్రిల్‌లో గ్రీన్కో అనుబంధ సంస్థలు బీఆర్ఎస్ రూ. 31 కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్లను సమకూర్చాయి. తిరిగి అక్టోబరులు మరో రూ. 10 కోట్ల రూపాయలను ఎలక్టోరల్ బాండ్ల రూపంలో సమకూర్చాయి. దీనిపై కూడా ఏసీబీ వివరాలు సేకరిస్తుంది. ఇప్పుడు సేకరిస్తున్న ఆధారాలు, డాక్యుమెంట్ల ఆధారంగా కేటీఆర్‌ను ఏసీబీ విచారించనుంది. మరోవైపు ఈ కేసులో ఏ2, ఏ3 గా ఉన్న అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి నివాసాల్లో కూడా ఏసీబీ తనిఖీలు చేపట్టింది.

### సుప్రీంలో ప్రభుత్వం కేవియట్

ఫార్ములా-ఈ రేసు వ్యవహారం సుప్రీంకోర్టు వద్దకు చేరింది. ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్ను హైకోర్టు ఇవాళ కొట్టివేసిన నేపథ్యంలో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లానున్నారంటూ వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లింది. ఈ కేసులో ముందుగానే కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ ఒకవేళ పిటిషన్ వేస్తే తమ వాదనలూ వినాలని ప్రభుత్వం అందులో కోరింది.

### 16న రావాలని ఈడీ నోటీస్

ఫార్ములా ఈ-రేసు కేసులో హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ను కొట్టివేసిన నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. ఈ కేసులో మనీ లాండరింగ్ జరిగిందన్న కేసులో విచారణకు రావాలని కేటీఆర్కు నోటీసులు జారీచేసింది. ఈనెల 16న ఈడీ కార్యాలయానికి రావాలని నోటీసుల్లో పేర్కొంది. కేటీఆర్ను జనవరి 7న విచారణ కోసం రావాలని ఈడీ గతంలోనే కోరింది. అయితే తన క్వాష్ పిటిషన్పై తుది తీర్పు వస్తోందని, తనకు ఈరోజు కాకుండా మరింత సమయం కావాలని ఆయన ఈడీ ఈ-మెయిల్ ద్వారా లేఖను పంపారు. దీనికి ఈడీ అధికారులు కూడా సమ్మతించారు. అయితే ఈరోజు హైకోర్టులో కేటీఆర్కు తీర్పు వ్యతిరేకంగా రావడంతో ఈడీ మరోసారి నోటీసులు జారీచేసింది.

# కొట్టుకున్నారు

## స్టేట్ ఆఫీసులు.. షేక్ | బీజేపీ x యూత్ కాంగ్రెస్





(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం మధ్యాహ్నం బీజేపీ శ్రేణులు గాంధీభవన్‌పైకి రాళ్లు విసురుతూ.. ముట్టడికి ప్రయత్నించారు. బీజేపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జ్ చేసి వారిని చెదరగొట్టారు. బారికేడ్లను తోసుకుంటూ ఒక్కసారిగా బీజేపీ కార్యకర్తలు గాంధీభవన్ లోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గాంధీ భవన్ ఆఫీస్ మీదకు రాళ్లు విసిరారు. బీజేపీ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ దాడికి నిరసనగా ఈ ముట్టడి చేశారు.

**కొట్టుకున్నారు**

కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీ పై ఢిల్లీ బీజేపీ నేత రమేశ్ బిదూరీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ నేతలు నాంపల్లిలోని బీజేపీ కార్యాలయం ముట్టడి చేసిన విషయం తెలిసిందే.. మంగళవారం ఉదయం నాంపల్లిలో కాంగ్రెస్ ,బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణతో ఉద్రిక్తత నెలకొంది. అక్కడ ఉన్న బీజేపీ కార్యకర్తలు ఎదురు దాడికి దిగారు. ఈ క్రమంలో కాంగ్రెస్ కార్యకర్తుల బీజేపీ కార్యాలయం పైకి రాళ్లు విసరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. బీజేపీ శ్రేణులు కర్రలతో కాంగ్రెస్ కార్యకర్తల వెంటపడ్డారు. ఈ ఘటనలో ఓ బీజేపీ కార్యకర్త తలకు గాయమైంది. పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. ఈ ఘటనకు నిరసనగా బీజేపీ శ్రేణులు గాంధీభవన్ పై దాడికి దిగారు. ఇరు పార్టీ కార్యాలయాల ముందు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**బండి సంజయ్ ఆగ్రహం**

బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం పట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పది మంది కార్యకర్తలు వచ్చి దాడులు చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. తమ పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్తో పాటు కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతకానితనంగా భావించొద్దని ఓ ప్రకటనలో బండి సంజయ్ తెలిపారు. తప్పుడు వ్యాఖ్యలు ఎవరూ చేసిన ఖండించాల్సిందేనని, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలే కాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు.

### బీజేపీ క్షమాపణలు చెప్పాలి- భట్టివిక్రమార్క

బిజెపి కార్యాలయం, గాంధీ భవన్ పై జరిగిన దాడులను ఉపేక్షించబోమని, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా అమలు చేస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఎవరు ఎవరిపై దాడులు చేసినా చట్టం తన పని తాను చేసుకుంటుందని, అసెంబ్లీలో కూడా ఇదే విషయాన్ని చెప్పామని ఆయన గుర్తుచేశారు. ఢిల్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రమేష్ బిదోరి గౌరవ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని భారతదేశంలో స్త్రీల పైన గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు ఖండించాలి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రియాంక గాంధీ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలపై బిజెపి కేంద్ర నాయకత్వం దేశానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**రెచ్చగొట్టింది వారే- జగ్గారెడ్డి ధ్వజం**

బండి సంజయ్..కిషన్ రెడ్డి లు బీజేపీ కార్యకర్తల్ని రెచ్చగొట్టి దాడులు చేయించారని, దాడులు చేస్తాం అంటున్నారు... రెచ్చగొడితే మా వాళ్ళు రెచ్చిపోతే తప్పు ముమ్మాటికీ బిజెపి నాయకులదేనని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఢిల్లీలో తమ పార్టీ నేత ప్రియాంక గాంధీ పై అనుచితంగా మాట్లాడక పోయి ఉంటే... మీ పార్టీ కార్యాలయం కి మా వాళ్ళు వచ్చే వాళ్ళు కాదు కదా. మాటలు అనేది మీరే... రెచ్చగొట్టి మీదే.. దాడులు చేసేది మీరే అంటూ జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు.

**రాజాసింగ్ గాంధీ భవన్ ఇటుక కూడా పీకలేడు - మెట్టు సాయి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్**

రాజాసింగ్ గాంధీ భవన్ ఇటుక కూడా పీకలేడని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. రాజాసింగ్ లాంటి కుక్కలకు ఎలా బుద్ధి చెప్పాలో తమకు తెలుసని, రాజాసింగ్ స్థాయి ఏంటో అందరికీ తెలుసన్నారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడితే రాజాసింగ్ హైదరాబాద్ లో తిరగలేడన్నారు.

## కేటీఆర్ జైలుకు వెళ్ళక తప్పదు: నిజామాబాద్ ఎంపీ అరవింద్

### ఏ జైలుకు వెళ్తారో కేటీఆర్ నిర్ణయించుకోవాలి

**హైదరాబాద్, మహా:** పదేళ్ళు రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకుందని, వారు దోచుకున్నదంతా కక్కించాల్సిన అవసరం ఉందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. కేటీఆర్ - కేసీఆర్ లు ఇంకా మాదే ప్రభుత్వంష మేమే పాలకులం అన్న భావనలో ఉన్నారని మండిపడ్డారు. అడ్వకేట్ లను తీసుకుని విచారణకు వస్తా అని కేటీఆర్, నా ఇంట్లో విచారణ చేయాలని కవిత విచారణ అధికారుల ముందు డిమాండ్లు పెడుతున్నారన్నారు. ఉద్యమం చేసినందుకు కేసీఆర్ ను గౌరవించవచ్చు కానీ ఆయన కొడుకు, కూతురు కారణంగా నష్టపోయారని అరవింద్ పేర్కొన్నారు. ప్రస్తుతం కేటీఆర్ ముందు రెండు ఆప్షన్లు ఉన్నాయని, చర్లపల్లి జైలా లేక తీహార్ జైలా అన్నది ఆయన ఎంచుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితులలో కేటీఆర్ జైలుకు వెళ్ళక తప్పదు అని పేర్కొన్నారు.

**దాడుల సంస్కృతి పోయిందనుకున్నా..**

బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండించిన ఎంపీ అరవింద్ కేసీఆర్ ఓడిపోయాక ఈ సంస్కృతి పోయిందని అనుకున్నానని అన్నారు. మా పార్టీ తెలంగాణ నుంచి కాశ్మీర్ వరకు ఉందని, తిరగబడి దాడి చేస్తే కాంగ్రెస్ పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలన్నారు. మేము రియాక్ట్ అయితే మీ జాతీయ నాయకులు దాక్కోడానికి కూడా ప్లేస్ దొరకదన్నారు. ఇదే మొదటి, చివరి హెచ్చరిక అని ఎంపీ ధర్మపురి అరవింద్ ఘాటుగా హెచ్చరించారు.

# మార్చి నెలాఖరుకు మెట్రోల డీపీఆర్‌లు పూర్తి చేయాలి

## శామీర్ పేట్-మేడ్చల్ మెట్రోల ప్రారంభంలో భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలి

### హెచ్‌జీసీఎల్ కింద రేడియల్ రోడ్ల నిర్మాణం

### మెట్రో ఎలివేటెడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ.), జేబీఎస్‌శామీర్‌పేట మెట్రో (22 కి.మీ.), ప్యారడైజ్‌మేడ్చల్ మెట్రో (23 కి.మీ.) మార్గాలకు సంబంధించి భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఎలైన్‌మెంట్ రూపొందించేటప్పుడే క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలన్నారు. మేడ్చల్ మార్గంలో ఎన్‌హెచ్ మార్గంలో ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్లను దృష్టిలో ఉంచుకొని మెట్రో లైన్ తీసుకెళ్లాలని సీఎం సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకే చోట ప్రారంభమయ్యేలా చూసుకోవాలని... అక్కడ అధునాతన వసతులు, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆయా ప్రాంతాల వారు ప్రతి పనికి నగరంలోకి రానవసరం లేకుండా అక్కడే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఆ జంక్షన్‌ను అభివృద్ధి చేయాలన్నారు. జంక్షన్‌కు సంబంధించిన పూర్తి ప్రణాళికను తయారు చేయాలని సీఎం ఆదేశించారు... హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాస రాజు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పురపాలక.. పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్.వి.ఎస్. రెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల కమిషనర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ తప్పు చేయకపోతే కోర్టుకు ఎందుకు వెళ్లారు?

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాజకీయాల్లో బాంబులు పేలడం మొదలైందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఫార్ములా ఈకార్ రేస్ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇవ్వడంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పుచేసిన వారు ఎప్పటికీ తప్పించుకోలేరని, ఎప్పటికైనా బయటపడాల్సిందేనన్నారు. 'మాకు BRS నాయకులు టార్గెట్ కాదు. మేము ఎవరినీ టార్గెట్ చేయడం లేదు. కేటీఆర్ తప్పు చేయకపోతే కోర్టుకు ఎందుకు వెళ్లారు? కేటీఆర్ మారలేదు.. ఆయన రైటర్ మారినట్లుంది. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగింది. కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న BRS చెప్పాలి. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయట పడాల్సినవి చాలా ఉన్నాయి. విదేశీ కంపెనీకి వెళ్లిన డబ్బులు ఎవరి ఖాతాకు వెళ్ళాయో తేలాలి. ప్రాంతీయ పార్టీల్లో రిచేస్ట్ పార్టీ BRS.. అంత డబ్బు ఎలా వచ్చింది? కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. హరీష్ అక్కడ ఉంటారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కావాలని కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసే ఆలోచన లేదంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు.



**బీఆర్ఎస్ కోరినందువల్లే విచారణలు**

ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు బిఆర్ఎస్ వాళ్లు అడిగితేనే వేశామని మంత్రి పొంగులేటి అన్నారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములాపై విచారణ వారే అడిగారు. కక్షపూరితంగా, ఉద్దేశపూరితంగా చేసింది ఏమీలేదు. సిస్టంలో వాళ్ళు తప్పులు చేశారు కాబట్టే అన్ని బయటపడుతున్నాయి. జైలుకు వెళ్తేనే సిఎం అవుతాను అనుకుంటే కేటీఆర్ కంటే ముందు కవిత ఉన్నారు. ఇవేవీ లాభనష్టాల కోసం జరుగుతున్నవి కాదు. అరవింద్ కుమార్ నిజాలు చెప్తే అన్ని బయటకు వస్తాయి. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీకి ఎలా వచ్చాయి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదని గుర్తు చేశారు.



# కేటీఆర్, హరీష్ రావు, కవిత అత్యవసర భేటీ



**హైదరాబాద్, మహా:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్య నాయకులు మాజీ మంత్రి టి హరీష్ రావు, ఎమ్మెల్సీ కవితలు అత్యవసరంగా భేటీ అయ్యారు. నందినగర్ నివాసంలో భేటీయైన కేటీఆర్, హరీష్ రావు, కవితలు తాజా రాజకీయ పరిస్థితులు, ఫార్ములా ఈ రేసు కేసులో పరిణామాలపై చర్చించారు. ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ కేసును కొట్టివేయాలంటూ, తనను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో వారు లీగల్ టీమ్ తో భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరిపారు.క్వాష్‌పిటిషన్‌కొట్టివేయడం.. ఈడీ విచారణకు కేటీఆర్ సమయం కోరడం.. ఏసీబీ 9వ తేదీన విచారణకు హాజరుకావాలని ఇచ్చిన నోటీసులపై ఈ సందర్భంగా ముగ్గురు నాయకులు న్యాయవాదుల బృందంతో చర్చించారు. ఫార్ములా ఈ రేసు కేసులో తదుపరి ఏం చేయాలన్న దానిపై వారు కీలక కసరత్తులో మునిగారు. కేసులో కేటీఆర్ అరెస్టును అడ్డుకునేలా సుప్రీంకోర్టు తలుపు తట్టే ప్రతిపాదనపై కూడా చర్చించారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలు ముగ్గురు కూడా చాల రోజుల తర్వాత అత్యవసరంగా ఒకచోట సమావేశం కావడంతో ఏం జరుతుందోనన్న ఉత్కంఠతో బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో నందినగర్ వద్దకు చేరుకున్నారు.

# నన్ను ఉరితీసినట్లు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు

**హైదరాబాద్, మహా :** తనను ఉరితీసినట్లు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈకార్ రేస్ కేసుపై మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కేటీఆర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్... తనపై నమోదైన కేసు రాజకీయ ప్రేరేపితమని, ఇది పూర్తిగా అక్రమ కేసు అని ఆరోపించారు. తాను అణా పైసా కూడా అవినీతి చేయలేదని... తన తప్పేమీ లేదని. న్యాయవాదుల సమక్షంలోనే విచారణ జరపాలని పేర్కొన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని నాపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. అవినీతిపరులకు అంతా అవినీతిలాగే కనిపిస్తోందని విమర్శించారు. తన క్వాష్ పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు కొట్టివేసింద ని... అయితే తాను సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తానని కేటీఆర్ అన్నారు. న్యాయ వ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. రేవంత్ కి విధ్వంసం, మోసం, డైవర్షన్ అనే మూడే తెలిసిన పనులు అని అన్నారు. ఇదే కాంగ్రెస్ నైజం అని అన్నారు. ఫార్మ్యాలా ఈ కారు రేసుపై కాదు... ఫార్మర్ సమస్యపై చర్చ జరగాలన్నారు. రేవంత్ మగాడివైతే జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో ఓపెన్ చర్చ పెట్టు... నేను వస్తా అని సవాల్ విసిరారు. ఈనెల 16న ఈడీ విచారణకు హాజరుకావాలని కేటీఆర్ చెప్పారు. నాపై కేసు పెట్టి ఎంజాయ్ చేస్తున్నారు. నన్ను ఉరితీసినట్లు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. అయితే సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆరు హామీల అమలులో కాంగ్రెస్ నిర్లక్ష్యంపై.. అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ డ్రామాను ప్రజల ముందు బట్టబయలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు, శ్రేణులు కెటిఆర్ పిలుపునిచ్చారు.

## స్థానిక ఎన్నికలపై బిగ్ ట్విస్ట్

# మే దాకా నో ఎలక్షన్?

## సమ్మర్‌లో సమరం




(మొదటిపేజీ తరువాయి)

రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు తీర్పు దానికి అడ్డుగా మారుతుంది. జనాభా మేరకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కులగణనను కూడా పూర్తి చేసింది. ఆయా లెక్కల ప్రకారం బీసీల రిజర్వేషన్ల శాతాన్ని ఖరారు చేస్తూ బీసీ కమిషన్ తుది నిర్ణయం తీసుకోవాలి. అనంతరం రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు పంపిస్తే దానికి అనుగుణంగా ఈసీ నోటిఫికేషన్ జారీచేస్తుంది. అనంతరం 21 రోజుల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలి . దీనికి తోడు గత బీఆర్ఎస్ సర్కార్ .. అమల్లోకి తెచ్చిన పంచాయతీ రాజ్ చట్టం2018 అమలుపై సందిగ్ధం నెలకొంది.

**సమ్మర్‌లో సమరం**

ఇక పిఆర్ చట్టంలో ఏమైనా మార్పులు చేస్తే జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు కేటాయించే అవకాశముందని తెలుస్తోంది. ఇదంతా ఇప్పట్లో జరిగేలా కనిపించడం లేదు. దీంతో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడొస్తుందా అని ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న ఆశావహులకు మరోసారి నిరాశ తప్పేలా లేదు. ఒకవేళ ఇవన్నీ మార్చిలోపు పూర్తి చేసిన ఆ తరువాత టెన్త్ , ఇంటర్, డిగ్రీ, ఎంట్రెన్స్ పరీక్షలు జరుగుతాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉంటుంది కాబట్టి మే మొదటి వారం నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తే జూన్ వరకు పూర్తి చేయవచ్చు అని ప్రభుత్వం తాజాగా ఆలోచిస్తోంది. మునిసిపాలిటీలలో ఆరునెలలు ప్రత్యేక అధికారుల పాలన విధించే అవకాశం ఉంది.

# రూ.140 కోట్లతో మంథని వద్ద గోదావరిపై నూతన బ్రిడ్జి: మంత్రి శ్రీధర్ బాబు



**మహా:** మంథని నుంచి మంచిర్యాలను కలుపుతూ గోదావరి నదిపై రూ.140 కోట్లతో బ్రిడ్జి మంజూరు చేసుకున్నామని, అదే విధంగా మంథనికి రింగ్ రొడ్డు నిర్మాణం వల్ల పట్టణ విస్తరణ పెరుగుతుందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం నాడు మంథనిలో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ విషయం వెల్లడించారు. పట్టణ విస్తరణ జరిగితూ దేశ, విదేశాలలో స్థిర పడిన ప్రజలు సొంత గ్రామాల్లో ఇండ్లు నిర్మించుకునేందుకు, ఇక్కడ పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రోడ్ల అభివృద్ధి ద్వారా వాణిజ్య సదుపాయాలు మెరుగవుతాయని మంత్రి పేర్కొన్నారు. మంత్రి పర్యటనలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# అసలు తప్పు ఎవరిది... చెప్పండి

- మాటలు అనేది మీరే... రెచ్చగొట్టి మీదే...
- మీరనకపోతే మావాళ్ళు వచ్చేవాళ్ళు కాదు కదా..?: మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి




**హైదరాబాద్, మహా:** బీజేపీ దిగజారుడు రాజకీయాలు చేస్తుందని, విలువలతో కూడిన రాజకీయం కేంద్ర బీజేపీ చేయకపోవడం దురదృష్టకరం అంటూ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ బీజేపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'భారత్ మాతా కీ జై అని నినాదాలు చేసే బీజేపీ నేతలు ప్రియాంక గాంధీని కించపరిచే విధంగా మీ మాజీ ఎంపీ భిధురి మాట్లాడారు. మా నాయకురాలు ప్రియాంక గాంధీని అవమానిస్తే ఊరుకోం. విలువలతో, అహింసా మార్గంలో రాజకీయాలు చేసే ప్రియాంక గాంధీ కుటుంబంపై మీ మాజీ ఎంపీ వ్యాఖ్యలు తప్పు పట్టాల్సింది పోయి.. సమర్థించుకుంటున్నారు. ప్రియాంక గాంధీపై మీ నాయకుడి వ్యాఖ్యలు చూసి టెంప్ట్ అయ్యి యూత్ కాంగ్రెస్ నేతలు దాడి చేశారు. మేము దాన్ని సమర్థించము... పార్టీ కూడా దాన్ని ఖండించింది. కానీ బండి సంజయ్.. కిషన్ రెడ్డిలు బీజేపీ కార్యకర్తల్ని రెచ్చగొట్టి దాడులు చేయించారు. దాడులు చేస్తాం అంటున్నారు. అసలు తప్పు ఎవరిది... చెప్పండి. డిల్లీలో మీ పార్టీ నేత ప్రియాంక గాంధీపై అనుచితంగా మాట్లాడకపోయి ఉండి ఉంటే మీ పార్టీ కార్యాలయానికి మావాళ్ళు వచ్చేవాళ్ళు కాదు కదా..? మాటలు అనేది మీరే... రెచ్చగొట్టి మీదే.. దాడులు చేసేది మీరే. భారత్ మాతాకి జై అనే మీరు... భారత్ మాతా బిడ్డ ప్రియాంక మీద చేసిన వ్యాఖ్యలు మీరు సమర్థించుకుంటున్నారు. ఇదా మీ పద్ధతి..? మీరు రెచ్చగొడితే మా వాళ్ళు కూడా రెచ్చిపోతారు. మా బలం ముందు మీ బలం సరిపోతుందా..? మేము ఎప్పుడైనా బీజేపీ మహిళా నేతలను కించపరిచామా..?' అంటూ జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# లొట్టపీసు కేసయితే.. భయమెందుకు కేటీఆర్?

## నిర్దోషివయితే.. నిరూపించుకో...

### బీజేపీ కీలక నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**హైదరాబాద్, మహా :** ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్ నిర్దోషిగా నిరూపించుకోవాలని బిజెపి కీలక నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో పదేళ్ల పాటు అధికారంలో మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కు పోలీసులు మంచిగా కనిపించారని ఎద్దేవా చేశారు. ఆయా వేదికలపై తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శమని ఉపన్యాసాలు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. గతంలో ప్రతిపక్ష నేతలను అదే పోలీసులు అరెస్ట్ చేసినప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఆయన వరకు వచ్చే సరికి కేటీఆర్ కు సీన్ అర్థం కాలేదని.. నేడు పోలీసులపై నమ్మకం లేదంటూ అర్థం లేని ఆరోపణలు కేటీఆర్ చేస్తున్నారని మండిపడ్డారు. ఫార్ములా ఈకారు రేసు కేసును లొట్టపీసు కేసు అని మాట్లాడిన కేటీఆర్ ఇప్పుడెందుకు పోలీసులను చూస్తే భయపడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఏ తప్పు చేయకపోతే.. సరైన అధారాలు చూపించి నిర్దోషిగా నిరూపించుకోవాలని రఘునందర్ రావు సవాల్ చేశారు.

# కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా మారుస్తాం

## : డొనాల్డ్ ట్రంప్



**మహా:** కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా మారుస్తామని కాబోయే అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ పునరుద్ఘాటించారు. కెనడా ప్రధాని పదవికి జస్టిస్ ట్రూడో రాజీనామా చేసిన కొన్ని గంటల్లోనే ఆయన ఈ ప్రకటన చేయడం గమనార్హం. ట్రూడోపై ప్రజా వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని పదవి నుంచి తప్పుకోవాలని కెనడాలోని అధికార లిబరల్ పార్టీ ఆయనను కోరింది. దీంతో పదవికి ట్రూడో రాజీనామా సమర్పించారు. నూతన ప్రధానిని ఎంపిక చేసే వరకు ఆపద్ధర్మ ప్రధానిగా ట్రూడో కొనసాగుతారు. ''అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా ఉండాలని చాలా మంది కెనడా ప్రజలు కోరుకుంటున్నారు. కెనడాను గట్టెక్కించడానికి ప్రత్యేక రాయితీలను ఇస్తూ అమెరికా ఇక బాధపడలేదు. వాణిజ్య లోటును మా దేశం భరించలేదు. జస్టిన్ ట్రూడోకు ఈవిషయం తెలుసు. అందుకే ఆయన రాజీనామా చేశారు'' అని పేర్కొంటూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. ''కెనడా ఒకవేళ అమెరికాలో కలిస్తే దానిపై వాణిజ్యపరమైన టారిఫ్‌లు వేయబోం. పన్ను భారం విధించబోం. రష్యా, చైనా నౌకల నుంచి కెనడాకు ముప్పు ఉండదు'' అని ట్రంప్ చెప్పుకొచ్చారు.



# ఢిల్లీలో ఏఐసీసీ హైటెక్ ఆఫీస్

## జనవరి 15నుండి ఢిల్లీలో కాంగ్రెస్ కొత్త చిరునామా

### పార్టీ అవసరాలను తీర్చేందుకే ఐకానిక్ భవనం

### ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్

### 47 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న పార్టీ కార్యాలయానికి గుడ్ బై

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ హైటెక్ హంగులు అందిపుచ్చుకుంటోంది. గత 47 సంవత్సరాలుగా 24, అక్బర్ రోడ్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహిస్తున్న పార్టీ కార్యాలయాన్ని జనవరి 15 నుండి న్యూఢిల్లీలోని 9ఎ, కోట్లా రోడ్‌లోని 'ఇందిరా గాంధీ భవన్'లోకి మారుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమక్షంలో పార్టీ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్, పార్టీ మాజీ అధినేత్రి సోనియా గాంధీ కొత్త భవనాన్ని ఆవిష్కరించనున్నారు. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) కెసి వేణుగోపాల్ దీనిపై మంగళవారం ప్రకటన విడుదల చేశారు. కాలంతో ముందుకు సాగడానికి హైటెక్ కార్యాలయం ఏర్పాటుచేసుకున్నామని, "అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి" ఈ హైటెక్ కార్యాలయం రూపొందించబడిందని, పరిపాలనా, సంస్థాగత మరియు వ్యూహాత్మక కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడానికి ఆధునిక సౌకర్యాలను ఈ ఐకానిక్ భవనం కలిగి ఉందన్నారు. కాంగ్రెస్ ముందుచూపును ఈ ఇందిరాభవన్ ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.



# ఇంటర్ విద్యార్థులకు సంక్రాంతి సెలవులు

## జనవరి 13 నుంచి 16 వరకు..

### 17న తిరిగి ప్రారంభం కానున్న కాలేజీలు

### వివరాలు వెల్లడించిన ఇంటర్ బోర్డు

**హదరాబాద్, మహా:** ఇంటర్ విద్యార్థులకు తెలంగాణ ఇంటర్ బోర్డు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. జనవరి 13 నుంచి 16 వరకు ఇంటర్ కాలేజీలకు సెలవులు మంజూరు చేస్తూ ప్రకటన చేసింది. జనవరి 17న తిరిగి కాలేజీలు ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు పేర్కొంది. సంక్రాంతి సెలవుల్లో విద్యార్థులకు కాలేజీలు ఎటువంటి క్లాసులను నిర్వహించొద్దంటూ స్పష్టం చేసింది. అలా చేస్తే ఆ కాలేజీలపై చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించింది. అయితే, ఈ నెల 11 రెండో శనివారం కావడం, 12న ఆదివారం కావడంతో మొత్తం ఆరు రోజులపాటు సెలవులు వచ్చాయి.




# ఏఎన్ఎన్.. ప్రజల పక్షపాతి

## వరంగల్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**వరంగల్, మహా :** ప్రజల గొంతుకగా ఎఎన్ఎన్ ఛానల్ వేగంగా దూసుకెళ్తున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖా మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం ఎఎన్ఎన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ములుగు జిల్లా కేంద్రంలో ఆవిష్కరించిన ఆమె ఈ సందర్భంగా ఛానల్ యాజమాన్యానికి, వరంగల్ జిల్లా టీమ్ కు అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎఎన్ఎన్ అద్భుత ప్రసారాలతో ప్రజల పక్షపాతిగా మారిందన్నారు. ఛానల్ యాజమాన్యం కంది శ్రీనివాసరెడ్డికి అభినందనలు తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ఎఎన్ఎన్ వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జి.చంద్రశేఖర్, రిపోర్టర్లు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చేసే అబద్ధపు ప్రచారాలు నిలబడవు

## మాజీమంత్రి జగదీశ్ రెడ్డి.. కేటీఆర్‌పై ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు విశ్వసించరని వ్యాఖ్య



**హైదరాబాద్, మహా :** కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసే అబద్ధపు ప్రచారాలు నిలబడవని, తమ పార్టీ నేతపై ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు విశ్వసించరని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కేటీఆర్ తెలంగాణ కోసమే పని చేశారన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడేలా తయారుచేసేందుకు, బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు కృషి చేశారన్నారు. ప్రపంచంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరాల్లో హైదరాబాద్‌ను ముందు నిలబెట్టేందుకు కేటీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. తమపై కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే బీఆర్ఎస్ మరింత బలపడుతుందన్నారు. కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మరని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి అన్నారు. న్యాయస్థానం, చట్టాలపై తమకు నమ్మకం ఉందన్నారు. రేవంత్ రెడ్డి కుట్రలను ఛేదించుకొని కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ నేతలను బెదిరించాలని చూస్తే భయపడేది లేదన్నారు. తమ ప్రజా పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వెంటపడతామన్నారు.

# కేటీఆర్ ఈ కేసును ఎదుర్కోవాల్సిందే

## మంత్రి జూపల్లి కృష్ణారావు

- బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయింది
- మళ్లీ అధికారంలోకి రావడం కల
- తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ శ్రీరామ రక్ష



**బాన్సువాడ, మహా:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈకార్ రేసు వ్యవహారంలో తప్పు చేయనప్పుడు కోర్టుకు కేటీఆర్ ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కేసును కేటీఆర్ ఎదుర్కోవాల్సిందేనని అన్నారు. కేటీఆర్ క్వాష్ పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసిందని... కేసు విచారణకు కేటీఆర్ హాజరు కావాలని చెప్పారు. బాన్సువాడలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే భూస్థాపితం అయిందని జూపల్లి అన్నారు. భవిష్యత్తులో కూడా ఆ పార్టీ కోలుకునే పరిస్థితి లేదని చెప్పారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం కలగానే మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. రైతు భరోసా కింద రైతులకు రూ. 21 వేల కోట్లను చెల్లించామని జూపల్లి తెలిపారు. కేసీఆర్ చేసిన అప్పులకు తమ ప్రభుత్వం ప్రతి నెల రూ. 6,500 కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తోందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలిగిందని అన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ శ్రీరామ రక్ష అని అన్నారు.

EDITORIAL ఎడిటోరియల్

# గేమ్ చేంజర్‌గా వైజాగ్

## భారత ముఖచిత్రాన్ని మార్చే మెగా హబ్

రూ.లక్షా 81వేల కోట్ల వ్యయంతో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు

నేడు ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం

ఎగుమతుల ద్వారా భారత్ కీలక శక్తిగా ఎదిగే అవకాశం



**వైజాగ్.. ఇపుడు భారత ముఖచిత్రాన్ని మార్చబోతున్నది. వైజాగ్ లో ఏర్పాటు చేయబోతున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు వేరే లెవెల్. ఇది భారత రవాణా రంగం రూపురేఖలనే మార్చబోతోంది. లక్ష 81వేల కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయబోతున్న ఈ గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టు దేశం మొత్తానికి గ్రీన్ హైడ్రోజన్ హబ్ కానుంది. భారత ప్రదాని నరేంద్రమోడీ దీనిని బుధవారం ప్రారంభించబోతున్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కాదు.. భారతదేశ చరిత్రలోనే ఇది వెరీ స్పెషల్. - మహా ప్రత్యేకం**

భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీనే ఉండబోతోంది. ఇప్పుడు మనం వాడుతున్న పెట్రోల్, డీజిల్ ఇక ఉండదు. థర్మల్ స్టేషన్ల నుంచి వస్తున్న విద్యుత్ కూడా ఉండకపోవచ్చు. ఇప్పటికే ఉత్పత్తి అవుతున్న రెన్యువల్ ఎనర్జీ సోర్సులు అయిన సోలార్, విండ్ పవర్‌లకు తోడుగా గ్రీన్ హైడ్రోజన్ రాబోతోంది. దీని ఉత్పత్తికి మన విశాఖపట్నం కేరాఫ్ అడ్రస్ కాబోతోంది. ఇండియాలో అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ హబ్ విశాఖ సమీపంలోని పూడిమడక సమీపంలో నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్ ఎన్టీపీసీ నిర్మిస్తోంది. లక్ష 81వేల కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయబోతున్న ఈ గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టు దేశం మొత్తానికి గ్రీన్ హైడ్రోజన్ హబ్ కానుంది. ఇప్పటికే ఎపిఐఐసి ఈ ప్రాజెక్టుకు 1200 ఎకరాల భూమిని అప్పగించింది. కాలుష్యానికి కేరాఫ్‌గా మారుతున్న డీజిల్, పెట్రోల్ వాహనాలు స్థానంలో కొన్నేళ్లుగా ఎలక్ట్రిక్ వాహనాలు వస్తున్నాయి. వాటి వినియోగం కూడా పెరిగిపోయింది. అయితే ఎలక్ట్రిక్ కన్నా మరింతగా ఉద్గారాలను తగ్గించే ఆల్టర్‌నేటివ్ గ్రీన్ హైడ్రోజన్. ఇప్పటికే ప్రధాన నగరాల్లో డీజిల్ తో నడుస్తున్న పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ బస్సులను ఎలక్ట్రిక్ కు మారుస్తున్నారు. భవిష్యత్‌లో వీటిని పూర్తిగా హైడ్రోజన్ సెల్ ఫ్యూయల్ బస్సులుగా మారుస్తారు.

**జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకం**

గ్రీన్ ఎనర్జీ మిషన్ అన్నది ఇండియాకు ప్రతిష్టాత్మక ప్రాజెక్టు. అందులో భాగంగా 2070 నాటికి భారత్లో కర్బన ఉద్గారాలను పూర్తిగా జీరో చేయాలన్నది లక్ష్యం. అంటే మనం తిరిగే వాహనాలు, పరిశ్రమలు, ఎలక్ట్రిసిటీ వీటన్నింటిలో జీరో ఎమిషన్స్ తీసుకురావాలన్నది లక్ష్యం. దానికోసమే రాజస్థాన్, ఏపీ, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో భారీ సోలార్, విండ్ పవర్ ప్లాంట్లు నెలకొల్పారు. ప్రైవేటు రంగంలో వస్తున్న ప్లాంట్లతో పాటు ప్రభుత్వరంగ సంస్థ అయిన ఎన్టీపీసీ ఇందులో ముఖ్య పాత్ర వహిస్తోంది. ఎన్టీపీసీ అనుబంధ సంస్థ ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఎన్జీఈఎల్ పెద్ద ఎత్తున రెన్యూవల్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తోంది. రామగుండంలోని సోలార్ ప్లాంట్లు, తమిళనాడులో ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, పలు చోట్ల విండ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు.

**గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్**

ఇప్పుడు వైజాగ్ లో ఏర్పాటు చేయబోతున్న ప్లాంట్ పూర్తిగా వేరే లెవల్. ఇప్పుడు ఇండియా నుంచి ఉత్పత్తి అవుతున్న ఎమిషన్స్‌లో 40శాతం వాహనరంగం నుంచే ఉన్నాయి. రాబోయే రోజుల్లో మొత్తం ఎలక్ట్రిక్, గ్రీన్ ఫ్యూయల్ వాహనాలుగా మార్చే మిషన్ కు ఈ ప్రాజెక్టు చాలా కీలకం. దీని నుంచి ప్రతి రోజూ 1500 మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్, 1500 మెట్రిక్ టన్నుల గ్రీన్ ఇథనాల్, 1500 మెట్రిక్ టన్నుల సస్టెయినబుల్ ఏవియేషన్ ఫ్యూయల్, 4500 టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయనున్నారు. 2032 నాటికి 5మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలన్నది భారత్ లక్ష్యం. ఆ దిశగా ఈ ప్లాంట్ ఏర్పాటు కీలక అడుగు. ఇప్పటి వరకూ మన దగ్గర హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ తయారీలేదు. ఎన్టీపీసీనే లద్దాక్ లో గ్రీన్ ఎనర్జీ మెబిలిటీ ప్లాంట్ ను ఏర్పాటు చేసి అక్కడ కొద్దిగా ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తోంది ఈ ప్రాజెక్టు ద్వారా లేహ్ లద్దాక్ లోనూ, గ్రేటర్ నోయిడా లోనూ పైలట్ పద్దతిలో హైడ్రోజన్ ఫ్యూయల్ బస్సులను ప్రారంభించారు. రవాణా మంత్రి నితిన్ గడ్కరీ హైడ్రోజన్ ఫ్యూయల్ కారును దిగుమతి చేసుకుని ఢిల్లీలోని రీసెర్చ్ సెంటర్లో దానికి హైడ్రోజన్ ఫ్యూయల్ ఇస్తున్నారు.

**గేమ్ చేంజర్‌గా వైజాగ్**

ఎన్టీపీసీ వైజాగ్ సమీపంలోని పరవాడ దగ్గర సింహాద్రి పేరుతో థర్మల్ పవర్ ప్లాంట్ ఉంది. దీనికి మరి కాస్త దూరంలోని పూడిమడక దగ్గర ఈ కొత్త ప్రాజెక్టు రాబోతోంది. మొదట్లో దీనిని కూడా థర్మల్ ప్లాంట్ గానే ప్రతిపాదించారు. ఆ తర్వాత ప్రయారిటీని మార్చి గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుగా మార్చారు. ప్రాజెక్టు వ్యయం కూడా పెరిగింది. ఈ ప్రాజెక్టుకు సమీపంలోనే గంగవరం, విశాఖ సీ పోర్టులున్నాయి. ఇక్కడ ఉత్పత్తి అయిన మిథనాల్‌ను ఈ పోర్టుల ద్వారా ఎగుమతి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీనికి అనుబంధంగా కొన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది.

### గో గ్రీన్ వ్యూహం

**2032 నాటికి 60 గిగావాట్స్ రెన్యూవల్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలన్నది ఎన్టీపీసీ లక్ష్యం. ఇప్పటికి 5 గిగావాట్ల ప్రాజెక్టులు ప్రారంభం అయ్యాయి. మరో 22 గిగావాట్ల ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. సోలార్, విండ్, న్యూక్లియర్ వంటి ఇతర ప్రాజెక్టులు ఇందులో ఉన్నా.. ఈ గ్రీన్ హైడ్రోజన్ అన్నది మాత్రం చాలా ప్రత్యేకం. ఇప్పటికైతే ఇందుకోసం భారీగా నీరు, ఎలక్ట్రిసిటీ అవసరం. ఉత్పత్తి ఖర్చు కూడా ఎక్కువే. ప్రస్తుతానికి కిలో హైడ్రోజన్ ఫ్యూయెల్ కు 3 డాలర్లు ఖర్చు అవుతోంది. దీనిని ఒక డాలర్ కు తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. సాంప్రదాయ ఇంధన వనరులు అయిన పెట్రోల్, డీజిల్ వంటి వాటితో జరుగుతున్న నష్టం, వాటి లభ్యత తగ్గడం వంటి కారణాలతో ఇక ఫ్యూచర్ అంతా హైడ్రోజన్ ఫ్యూయల్ ఉండే అవకాశం ఉంది. హైడ్రోజన్ ఉత్పత్తిలో ముందుకు వెళితే.. ఇంధన దిగుమతుల భారం తగ్గడమే కాదు... ఎగుమతుల ద్వారా భారత్ కీలక శక్తిగా ఎదిగేందుకూ అవకాశం ఉంటుంది. అందుకే భారత్ ఈ దిశగా పయనాన్ని ప్రారంభించింది.**

# భారత్‌పోల్ ఆగయా

## ఇక విదేశాలకు పరారయ్యే నేరగాళ్లకు చుక్కలే..

## పోర్టల్ ప్రారంభించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**మహా:** 'భారత్ పోల్' పోర్టల్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా మంగళవారం ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయి కేసుల దర్యాప్తును వేగవంతం చేసే లక్ష్యంతో 'భారత్ పోల్'ను తీసుకొచ్చామని ఆయన వెల్లడించారు. విదేశాలకు పరారైన నేరగాళ్లను దర్యాప్తు సంస్థలు భారత్‌కు తిరిగి తీసుకొచ్చేందుకు 'భారత్ పోల్' విభాగం దోహదం చేస్తుందన్నారు. ఈ కొత్త వ్యవస్థతో పాటు మూడు నేరచట్టాలపై రాష్ట్రాలకు శిక్షణ ఇచ్చే బాధ్యతను సీబీఐ తీసుకుంటుందని అమిత్ షా తెలిపారు. "దేశానికి చెందిన అంతర్జాతీయ దర్యాప్తును మరో యుగంలోకి తీసుకెళ్లే అడుగు ఇది. ఇప్పటివరకు ఇంటర్‌పోల్‌తో భారత్ తరపున సీబీఐ మాత్రమే సమన్వయం చేసుకునేది. ఇకపై భారత్‌పోల్ పోర్టల్ ద్వారా దేశానికి చెందిన ప్రతి దర్యాప్తు సంస్థ, అన్ని రాష్ట్రాల పోలీసులు నేరుగా ఇంటర్‌పోల్‌ను సంప్రదించొచ్చు" అని కేంద్ర హోం మంత్రి చెప్పారు. "భారత్ పోల్ పోర్టల్ ద్వారా ప్రపంచంలో జరిగే అనేక నేరాల తీరుతెన్నులను ఎప్పటికప్పుడు దర్యాప్తు సంస్థలు విశ్లేషించవచ్చు. అలాంటి నేరాలు భారత్‌లో జరగకుండా అడ్డుకట్ట వేయొచ్చు" అని అమిత్‌షా వివరించారు.

### భారత్ పోల్ పోర్టల్ విశేషాలివీ

**తక్షణ సమాచార బదిలీ :**

భారత్‌పోల్ పోర్టల్ ద్వారా మనదేశంలోని దర్యాప్తు సంస్థల మధ్య సమాచార మార్పిడి వేగంగా జరుగుతుంది. విదేశీ దర్యాప్తు సంస్థలతో భారత దర్యాప్తు సంస్థల సమన్వయం, సమాచార మార్పిడి వేగవంతమవుతాయి.

**అంతర్జాతీయ స్థాయి కేసుల దర్యాప్తునకు వేదిక :**

వివిధ కేసులకు సంబంధించి విదేశాల్లో ఉన్న నిందితులు, నేరగాళ్ల వివరాలను భారత్‌పోల్ పోర్టల్ వేదికగా ఇంటర్‌పోల్‌కు, వివిధ దేశాల దర్యాప్తు సంస్థలకు పంపొచ్చు. రెడ్ కార్నర్ నోటీసుల అంశంపై సమాచారాన్ని దర్యాప్తు సంస్థలు ఇచ్చిపుచ్చుకోవచ్చు.

**తేలికగా సమన్వయం..**

మనదేశంలోని కేంద్రప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్ర పాలిత ప్రాంతాల దర్యాప్తు సంస్థలు పరస్పర సమన్వయం కోసం భారత్‌పోల్ పోర్టల్‌ను వాడుకుంటాయి. అన్ని రాష్ట్రాల పోలీసులు కూడా దీన్ని వేదికగా చేసుకొని కమ్యూనికేషన్ చేసుకుంటాయి.

**మెరుపు వేగం**

లెటర్లు, ఈమెయిల్స్, ఫ్యాక్సులు వంటి పాత తరహా కమ్యూనికేషన్ వ్యవస్థల స్థానాన్ని భారత్ పోల్ పోర్టల్ భర్తీ చేస్తుంది. డిజిటల్ మాధ్యమంలో వేగంగా సమాచార బదిలీ జరుగుతుంది. సీబీఐ, ఇంటర్‌పోల్ మధ్య కమ్యూనికేషన్ మునుపటి కంటే మెరుగు అవుతుంది. అంతర్జాతీయ మద్దతు అవసరమైన సున్నితమైన కేసుల్లో పోలీసు శాఖకు అవసరమైన అన్ని రకాల టెక్నికల్ టూల్స్‌ను, వాటిపై గైడెన్స్‌ను భారత్‌పోల్ పోర్టల్ అందిస్తుంది. కేసులను త్వరగా పరిష్కరించాలంటే దర్యాప్తు విభాగాల సత్వర స్పందన, సమన్వయం అత్యవసరం. అంతర్జాతీయ స్థాయిని కలిగిన కేసుల్లోనూ ఇది కీలకం. ఈ లోటును ఇక నుంచి భారత్‌పోల్ పోర్టల్ తీర్చబోతోంది.




**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
editor@mahaadaily.com | whatsapp-
7436939999

# ఆరోగ్య శ్రీ పథకాన్ని.. అనారోగ్యశ్రీగా మార్చారు

**ఆరోగ్యానికి పెద్దపీట అంటూనే కత్తిపీట వేస్తున్నారు**

**కూటమి సర్కార్ ప్రజల ఆరోగ్యం చెలగాటం ఆడుతోంది**

**ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



**ఏపీ:** పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఆరోగ్య శ్రీ అని, ఈ పథకం, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి మానస పుత్రిక అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ప్రాణాలు తీసే జబ్బొచ్చినా సంజీవని లాంటి ఆరోగ్య శ్రీ పథకాన్ని.. కూటమి సర్కార్ అనారోగ్య శ్రీగా మార్చిందంటూ ఆమె విమర్శించారు. రూ. 3 వేల కోట్లు బకాయిలు చెల్లించకుండా, వైద్యసేవలు నిలిచేదాకా చూడటం అంటే.. పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రనే ఇదంతా అంటూ షర్మిల ఆరోపించారు. ఆరోగ్య శ్రీ పథకానికి మంగళం పాడి.. ప్రజల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఆమె మండిపడ్డారు. ఆరోగ్యానికి పెద్దపీట అంటూనే కత్తిపీట వేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ.. దానిని చివరకు వదిలించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకానికి బకాయిలు గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టినవి అయినా.. వాటిని చెల్లించే బాధ్యత కూటమి ప్రభుత్వంపైనే ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆమె డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించి, పథకానికి ఏ లోటూ రాకుండా చూడాలన్నారు.

# ప్రధాని మోదీ విశాఖ రోడ్ షోకు ముస్తాబైన ప్రచార రథం



**విశాఖ, మహా:** ప్రధాని నరేంద్రమోదీ విశాఖ రోడ్ షో కోసం ప్రచార రథాన్ని ముస్తాబు చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత ప్రచార రథంను భారత ప్రధాని శ్రీ నరేంద్రమోదీ బుధవారం చేసే రోడ్ షో కోసం తయారు చేశారు. ఇప్పటి వరకూ ఈ రథంను అనిత తన ప్రచారంకు ఉపయోగించారు. ప్రధాని సిరిపురం సిద్ధి వినాయక ఆలయం నుంచి సభా వేదికవరకూ నిర్వహించే ప్రధాని రోడ్ షో కోసమే తీర్చిదిద్దిన ఈ ప్రచార రథం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.



# వాల్తేరు డివిజన్ పై మోదీ స్పష్టమైన ప్రకటన చెయ్యాలి

**లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బాబ్జి**



**విజయనగరం, మహా:** ఉత్తరాంధ్ర ప్రజలు నాలుగు దశాబ్దాలుగా కోరుకుంటున్న ప్రత్యేక రైల్వే జోన్ కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారం విశాఖపట్నంలో శంకుస్థాపన చెయ్యడానికి ఏర్పాట్లు చెయ్యడం అభినందనీయమని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం జోన్ కి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) విడుదల చెయ్యకపోవడమేమిటని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వాల్తేరు డివిజన్ పై పూర్తి స్థాయి ప్రకటన చెయ్యాలని భీశెట్టి డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన తరువాత జోన్ ప్రకటించాక ఇంతవరకూ ఎందుకు పనులు ప్రారంభించలేదని, వాల్తేరు, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్ల పరిధిలోని అభివృద్ధి పనులు కోసం వెంటనే జీఎమ్ స్థాయి అధికారిని కేంద్ర ప్రభుత్వం నియమించి పనులు ప్రారంభించాలన్నారు. విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభలో మోదీ ఉత్తరాంధ్ర ప్రజల అనుమానాలను నివృత్తి చెయ్యాలని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంతో దొంగాట ఆడటం మంచిది కాదని భీశెట్టి అన్నారు. జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశంలో డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ రాసిన జనబలం పత్రికను విడుదల చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఆకుల దామోదర రావు, కాండ్రేగుల ప్రసాద్, సత్యనారాయణ మాస్టారు, రాయి పద్మావతి, అల్లంశెట్టి నాగభూషణం, దాలినాయుడు, పి.ఎల్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.



# పీహెచ్‌సీ వద్ద ఆశా వర్కర్ల నిరసన

**పార్వతీపురం, మహా:** మన్యం జిల్లా కొమరాడ మండలం కునేరు రాంబద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ఆశా వర్కర్లతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. కొమరాడ మండలంలో కొమరాడ మాదలంగి రాంబద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సుమారు 110 మంది ఆశా వర్కర్లు తమ విధులు నిర్వహిస్తున్నారని, వారందరికీ పని భారం తగ్గించాలని, ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు రాజకీయ వేధింపులు ఆపాలని, ఆశా వర్కర్లకు సంక్షేమ పథకాల అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెన్షన్ బెనిఫిట్స్ కల్పించాలని, అంతేగాక తమకు ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు.

# ఉక్కు దీక్షా శిబిరం సందర్శన

**ఉక్కు పరిరక్షణ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు**

**దొడ్డి కొమరయ్య చిత్ర యూనిట్**

**విశాఖ, గాజువాక, మహా:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చిత్ర యూనిట్ మంగళ వారం కూర్మ న్న పాలెం ఉక్కు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. కూర్మ న్న పాలెం కూడలిలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేపడుతున్న 36 గంటల దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి దొడ్డి కొమరయ్య చిత్ర దర్శకులు ఎం. సేనాపతి మాట్లాడుతూ ప్రజల సంపద ఐన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నాలను విరమించుకోవాలని, త్యాగాల పునాదుల మీద ఏర్పాటైన విశాఖ ఉక్కు కర్మాగారంను ప్రైవేట్ పరం చేయడం కేంద్రానికి తగదన్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేపడుతున్న ఉద్యమానికి తమ చిత్ర యూనిట్ సంపూర్ణ మద్దతు నిస్తున్నదని అన్నారు.

# అనంతకు డాకు టీమ్

**ఆసక్తిగా ఎదురుచూస్తున్న బాలయ్య ఫ్యాన్స్**

**ఏపీ, మహా:** అనంతపురంలో ఈ నెల 9న 'డాకు మహారాజ్' ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనున్న విషయం తెలిసిందే. సినీ తారలు సీమకు తరలిరానున్నారు. హీరో బాలకృష్ణ, కథానాయికలు ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, గ్లామర్ రోల్లో కనిపించిన ఊర్వశి రౌతేలా, దర్శకుడు బాబీ అనంతలో సందడి చేయనున్నారు. ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్ రానున్నారు. బాలయ్య ఫ్యాన్స్ ఈ వేడుక కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఈవెంట్ జరగనుంది.

# కర్నూలు వైసీపీ నియోజకవర్గ ఇంచార్జిగా ఎస్వీ విజయమనోహరి..?

**పార్టీ ఆదేశాల కోసం వేచి చూడడమే తరువాయి**

**స్థానిక రాజకీయాల్లో భారీగా చర్చ**



**కర్నూలు, మహా:** కర్నూలు నియోజకవర్గం వైస్సార్సీపీ నియోజకవర్గం ఇంచార్జిగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి సతీమణి మాజీ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎస్వీ విజయ మనోహరిని ఆ పార్టీ అధిష్టానం సూచనా ప్రాయంగా ఎంపిక చేసినట్లు సమాచారం. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఇంతియాజ్ వైసీపీకి రాజీనామా చేశారు. గత ఏడు నెలలుగా పార్టీకి దూరంగా ఉన్న ఇంతియాజ్ రాజీనామా చేయడంతో ఆ పదవి కోసం మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ ఎదురు చూశారు. అయితే ఇటీవల ఎన్నికల అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వి మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే ఆఫీజ్ ఖాన్ కు విభేదాలు పొడచూపిన విషయం తెలిసిందే. దీంతో కర్నూల్ సిటీతోపాటు నియోజకవర్గంలో తనదైన అనుచర గణాన్ని పెంపొందించుకోవడంలో ఎస్వీ మోహన్ రెడ్డి సఫలీకృతం కావడంతో పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలను ఆయనకు అప్పజెప్పారు. అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని తిరస్కరించలేని మాజీ ఎమ్మెల్యే ఆఫీజ్ ఖాన్ ప్రస్తుతం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నాడు. సంక్రాంతి తరువాత వైసీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటన ఉండటంతో మరో రెండు రోజుల్లోనే నియోజకవర్గం ఇంచార్జి బాధ్యతలను ఎస్వీ విజయమనోహరికి అప్పజెప్పనున్నారని, పార్టీ ఆదేశాల కోసం వేచి చూడడమే తరువాయి అన్న వార్తలు కర్నూలు రాజకీయాల్లో చర్చా నీయంశంగా మారాయి.



# పోలీసుల గృహ నిర్బంధంలో సీపీఎం అప్పలరాజు

**అనకాపల్లి, ఎస్. రాయవరం, మహా:** నక్కపల్లి మండలం రాజయ్య పేట ప్రాంతంలో ఏర్పాటు తల పెట్టిన బల్క్ డ్రగ్స్ కంపెనీల శంఖుస్థాపనకు నేడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విశాఖపట్నం వస్తున్న సందర్భంగా పర్యావరణానికి, ప్రజలు ఆరోగ్యాలకు, ప్రాణాలకు, మత్స్యకారుల ఉపాధికి నష్టం కలిగించే బల్క్ డ్రగ్స్ ఏర్పాటు చేయవద్దని, వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులకు ప్యాకేజీ పరిహారం ఇవ్వాలని నిర్వాసితులు తరుపున పోరాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజును ఎస్.రాయవరం మండలం ధర్మవరంలో పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ నేపథ్యంలో సీపీఎం తీవ్ర అభ్యంతరం తెలిపింది.

# మోడీ సభకు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలి

**చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**

**విశాఖపట్నం, మహా:** విశాఖ ఏయూ గ్రౌండ్లో నేడు జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రోడ్ షో, భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తరలిరావాలని చిలకలూరిపేట ఎమ్మెల్యే పెందుర్తి నియోజకవర్గ అబ్జర్వర్ ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. ఈ మేరకు మంగళవారం ఉదయం అనకాపల్లి జిల్లా పెందుర్తిలో నియోజకవర్గంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా భారత ప్రధాని విశాఖపట్నం విచ్చేయుచున్న సందర్భంలో సాదరంగా ఆహ్వానించడానికి పెందుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి, బీజేపీ ఇంచార్జ్ గొర్లి రామానాయుడు నేతృత్వంలో సుమారు 35 వేల మందిని సభకు తరలించేందుకు సన్నహాలు పూర్తయ్యాయన్నారు. ఇందులో భాగంగా పెందుర్తి సబ్బవరం పరవాడ మండలం నుంచి సుమారుగా 40 వేల మంది తరలించడం జరుగుతుందన్నారు. వీరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా కూటమి నాయకులు అన్ని రకాల సదుపాయాలు కలిగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుమారు రూ. 2 లక్షల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు, ప్రారంభోత్సవాలకు నాంది పలుకుతారన్నారు. దీనివల్ల అభివృద్ధితోపాటు ఉపాధి సమస్య కలుగుతుందని స్పష్టం చేశారు. బుధవారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల ప్రాంతంలో జరగనున్న రోడ్ షోకు, భారీ బహిరంగ సభకు విశేష జన సమూహం హాజరై ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు స్వాగతం పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నందిగం సురేష్‌కు మరోసారి చుక్కెదురు

**ముందస్తు బెయిల్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు**

**ఏపీ:** వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు మరోసారి చుక్కెదురైంది. సుప్రీంకోర్టులోనూ ఆయనకు నిరాశే ఎదురయ్యింది. తనకు ముందస్తు బెయిల్ ను మంజూరు చేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. వెలగపూడిలో ఓ హత్య కేసులో బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ నిందితుడిగా ఉన్నారు. హత్య కేసులో తుళ్లూరు పోలీసులు ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే, పోలీసులు అరెస్టు చేయగా బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆయన ఆశ్రయించాడు. కేసు తీవ్రత దృష్ట్యా సురేష్‌కు ఏపీ హైకోర్టు బెయిల్ నిరాకరించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ నందిగం సురేష్ సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఆ పిటిషన్ మంగళవారం పిటిషన్ విచారణకు రాగా ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేయకపోవడంతో తాము కూడా జోక్యం చేసుకోలేమంటూ న్యాయస్థానం తేల్చిచెప్పింది.

# హెచ్‌ఎంపీవీపై ఏపీ అప్రమత్తం

**ఏపీ మంత్రి సత్యకుమార్**



**ఏపీ:** కర్ణాటక రాష్ట్రంలో రెండు హ్యూమన్ మెటాన్యుమో వైరస్(హెచ్ఎంపీవీ) కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమయ్యింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వైరస్‌పై ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటుందని వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వైరస్ పట్ల రాష్ట్రానికి ఏ ప్రమాదం లేదని ఐసీఎంఆర్ఏ స్పష్టం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. హెచ్ఎంపీవీ వైరస్‌పై అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతం ఆయన మీడియాతో మాట్లాడారు. నిరంతం నాలుగు రోజులుగా సమీక్షలు నిర్వహిస్తున్నామని, అన్ని జిల్లాలోనూ వైద్య సిబ్బందిని అలెర్ట్ చేశామన్నారు. కేంద్రంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సలహాలు, సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. వైద్య అధికారులతో బృందాలను ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ముందస్తు జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ మంత్రి పేర్కొన్నారు. వైరస్ వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మందులను పీసీఆర్ టెస్టులు, మల్టీఫ్లెక్స్, యూనిఫ్లెక్స్ టెస్టులు చేయవలసిన అవసరముంటుందని, వాటిని అందుబాటలో ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# హెచ్‌ఎంపీవీ పట్ల ఆందోళన వద్దు

**కోవిడ్ మాదిరిగానే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. జిల్లా వైద్యాధికారిణి జీవనరాణి**

**విజయనగరం, మహా:** హెచ్ఎంపీవీ వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎస్. జీవనరాణి చెప్పారు. అయితే కోవిడ్ సమయంలో తీసుకున్న మాదిరిగానే తగిన జాగ్రత్తలను తీసుకోవాల్సి ఉంటుందని సూచించారు. తమ ఛాంబర్‌లో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న హెచ్ఎంపీవీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించడం తదితర ముందుజాగ్రత్త చర్యలను తీసుకోవాలని తమకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని తెలిపారు. ఇదేమీ అంత ప్రమాదకరం కాదని, ఆందోళన చెందవద్దని సూచించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా వైద్యారోగ్య రంగాన్ని



మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వ పరంగా కృషి జరుగుతోందని చెప్పారు. సీజనల్ వ్యాధులను అదుపు చేసేందుకు జిల్లాలో అన్ని రకాల జాగ్రత్తలను తీసుకున్నామని తెలిపారు. దీనిలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామని వెల్లడించారు. ఏ వ్యాధిని అదుపు చేయాలన్నా, అరికట్టాలన్నా ప్రజల సహకారం తప్పనిసరి అని ఆమె స్పష్టం చేశారు. వ్యాధులను అదుపుచేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం విస్తృత చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించినప్పుడే సరైన ఫలితాలు వస్తాయన్నారు. ప్రజలకు 24 గంటలూ మెరుగైన వైద్యసేవలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రాణాంతక కేన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, దీనికి ప్రజలంతా సహకరించాలని కోరారు. అలాగే జాతీయ కుష్టువ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా ఈనెల 20 నుంచి ఇంటింటి సర్వేను ప్రారంభిస్తామని, దీనికి ప్రజలంతా తమవంతు సహకారం అందించి, శరీరంపై స్పర్శ లేని మచ్చలు, ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే తమ సిబ్బందికి తెలియజేయాలని డీఎంఅండ్‌హెచ్ఓ సూచించారు.



# తుది ఓటర్ల జాబితాను ప్రకటించిన ఈసీ

**ఏపీలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు**

**ఏపీ:** సవరించిన తుది ఓటర్ల జాబితాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రకటించింది. ఆ జాబితా ప్రకారం 2025 జనవరి 1 నాటికి ఏపీలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు ఉనట్లు తెలిపింది. వారిలో 2,10,81,814 మంది పురుష ఓటర్లు, 2,02,88,549 మంది మహిళా ఓటర్లు ఉన్నారని ఈసీ వెల్లడించింది. అలాగే 66,690 మంది సర్వీస్ ఓటర్లు, 3400 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని ఏపీ ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ మొత్తం ఓటర్లలో 18 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ఓటర్లు 5,14,646 మంది ఉన్నట్లు ఈసీ తెలిపింది. ఇక రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని తెలిపింది. కాగా, ముసాయిదా ఓటర్ల జాబితాను గతేడాది అక్టోబర్ 29న ఏపీ ఎన్నికల సంఘం ప్రకటించింది. ముసాయిదా జాబితాపై అదే ఏడాది నవంబర్ 28 వరకు అభ్యంతరాలను స్వీకరించింది. ఈ సందర్భంగా వచ్చిన అభ్యంతరాలకు పరిష్కారం చూపి సవరించిన తుది ఓటర్ల జాబితాను మంగళవారం ప్రకటించింది.

# ఏపీ అప్పులమయంగా మారింది

**అభివృద్ధిలో బాగా వెనుకబడ్డాం.. మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి**

**ఏపీ:** మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం పదవి కోసం తాను ఎటువంటి లాబీయింగ్ చేయలేదని తెలిపారు. నెల్లూరులో పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ... తనకు సీఎం పదవి కావాలని ఎవరినీ తాను అడగలేదన్నారు. సీఎం పదవి కోసం ఎవరికీ కనీసం ఒక కప్పు టీ కూడా ఇవ్వలేదన్నారు. అయితే, తనకు ముఖ్యమంత్రి పదవి వచ్చినప్పుడు ప్రజలకు ఎలా మేలు చేయాలనే తాను ఆలోచించానని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే అప్పుడు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశానని వివరించారు. ఏపీ అప్పులమయంగా మారి, అభివృద్ధిలో బాగా వెనుకబడ్డామంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీకి పోలవరం ఒక వరమని ఆయన అన్నారు. పోలవరం పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే అమరావతిని కూడా త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఎంత వేగంగా అభివృద్ధి చేస్తే అంతకంటే వేగంగా నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. వైఎస్ జగన్‌కు బీజేపీ సపోర్టు చేస్తుందని అనడం సరికాదంటూ ఆయన హితవు పలికారు. అది కోర్టుల్లో ఉన్న వ్యవహారమని.. సీబీడీ, ఈడీ కోర్టులకు సంబంధించినదన్నారు. ఏడాదిలోపే విచారణ పూర్తి కావాల్సి ఉన్నా ప్రజాస్వామ్యంలో ఉన్న లొసుగుల వల్ల జాప్యం జరుగుతుండొచ్చంటూ ఆయన అభిప్రాయపడ్డారు.



# మినీ మేడారం జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి

- పనులు నాణ్యతతో చేపట్టాలి
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు
- రాష్ట్ర మంత్రి సీతక్క




**ములుగు, మహా:** ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు జరుగనున్న మినీ మేడారం జాతరకు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతీ పని నాణ్యతతో చేపట్టి శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మహా జాతర సందర్భంగా జరిగిన చిన్న చిన్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. రానున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని మంగళవారం ములుగులోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరీష్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, డీఎఫ్వో రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మినీ మేడం జాతరను పురస్కరించుకొని వారంరోజులుగా భక్తుల రాక పెరిగిందని, ఫిబ్రవరి మొదటి వారం నుండే భక్తుల తాకిడి అధికం కానున్న సందర్భంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మేడారం జాతరకు వచ్చి అన్ని లింక్ రోడ్లను జనవరి 31లోగా పూర్తిచేయాలన్నారు. అమ్మవార్లను భక్తులు దర్శించుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్ల ఏర్పాటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య లోపం జరగకుండా కార్మికులను ఏర్పాటు చేయాలని డీపీవోను ఆదేశించారు. ఐదు రోజులపాటు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంతోపాటు, పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. జంపన్న వాగు వద్ద మహిళా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేయాలని, భక్తులకు అవసరమయ్యే పనులను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో ఎండోమెంట్ ఈఓ రాజేందర్, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా, ఐటీడీఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## ఆదిలాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి



**ఆదిలాబాద్, మహా:** ఆదిలాబాద్ పట్టణంలో సోమవారం నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం సూపర్ సక్సెస్ అయ్యిందని ఆదిలాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసినందుకు ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి సీతక్క, ప్రొటోకాల్ చీఫ్ హర్కార వేణుగోపాల్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ ఎంపీ, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జిలు, కౌన్సిలర్లు, వివిధ కమిటీల చైర్మన్లు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ బాధ్యులు, పట్టణ కాంగ్రెస్, మహిళా విభాగం, బ్లాక్ మండల, గ్రామ కాంగ్రెస్ కమిటీ బాధ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అనుబంధ విభాగాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ,సేవాదళ్ సభ్యులతోపాటు కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తకు పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర నాయకులు అందించిన స్ఫూర్తితో ముందుకు వెళ్తామని వారి దిశానిర్దేశంలో కలసి పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# వేంకటేశ్వర ఆలయాన్ని సందర్శించిన కాంగ్రెస్ ప్రముఖులు



**ఆదిలాబాద్, మహా:** ఆదిలాబాద్ పార్లమెంటరీ మీటింగ్ కు విచ్చేసిన ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్, ప్రొటోకాల్ చీఫ్ హర్కార వేణుగోపాల్, ఎమ్మెల్సీ దండె విఠల్, జీసీసీ చైర్మన్ కోట్నాక్ తిరుపతి, టీపీసీసీ సెక్రటరీ సత్తు మల్లేష్, మాజీ ఎంపీ వేణుగోపాల చారి, మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తదితర నేతలు ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డితో కలిసి స్థానిక మార్వాడి ధర్మశాలలోని వేంకటేశ్వర ఆలయాన్ని దర్శించారు. ఆలయ ప్రధాన అర్చకులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అతిథులకు ఆలయ విశిష్టతను తెలిపారు. అనంతరం చేతులకు కంకణాలు ధరింప చేసి శాలువాలతో సత్కరించారు. తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

### మార్వాడి ధర్మశాల వెంకటేశ్వరుడు

# మహేష్ కుమార్ గౌడ్‌కు సెంటిమెంట్

**ఆదిలాబాద్, మహా:** టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ఆదిలాబాద్ పర్యటన అచ్చివచ్చింది. గత ఫిబ్రవరిలో మొదటిసారిగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ హోదాలో ఇక్కడికి వచ్చినప్పుడు స్థానిక అంబేద్కర్ చౌక్ లో గల పురాతన సుప్రసిద్ధ మార్వాడి ధర్మశాల వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సెప్టెంబర్ లో ఆయనకు టీపీసీసీ పగ్గాలను హైకమాండ్ అప్పజెప్పింది. తాజాగా సోమవారం జరిగిన పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి ఆదిలాబాద్ కు వచ్చిన మహేష్ కుమార్ గౌడ్ కార్యక్రమం అనంతరం ఇక్కడే బస చేసి ఉదయమే మిగతా అతిథులతో కలసి అదే మార్వాడి ధర్మశాల ఆలయాన్ని దర్శించుకున్నారు. దీంతో ఈ ఆలయ సందర్శన ఆయనకు సెంటిమెంట్ గా భావిస్తున్నారు విశ్లేషకులు.

# పెద్ద అంబర్ పేట్‌ను అభివృద్ధి చేయండి

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం



అబ్దుల్లాపూర్మెట్, జనవరి 07, మహా: పెద్ద అంబర్ పేట్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు పరిసరాల్లో ఐటీ టవర్ ను ఏర్పాటు చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకోకుండా ఈ ప్రాంతం అంధకారంలో ఉంటుందని అన్నారు. హైదరాబాద్ కు నాలుగు దిక్కులలో భాగంగా ఒక విజయవాడ జాతీయ రహదారి పెద్ద అంబర్పేట్ పరిధి అభివృద్ధికి నోచుకోలేకపోతుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఐటీ కంపెనీలు వస్తే అభివృద్ధి చెందుతుందన్నారు. ఏళ్లు గడుస్తున్నా ఈ ప్రాంతం అన్యాయానికి గురువుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో విలువైన భూములున్నప్పటికీ అభివృద్ధిలో వెనుకబడిందని... కాంగ్రెస్ ప్రజా పాలనలోనైనా అంబర్పేట్ కు ఐటీ కంపెనీలకు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. వెంటనే స్పందించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి... ఐటీశాఖ, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు లేఖ వ్రాశారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్రెడ్డి, కౌన్సిలర్ సిద్దంకి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నె నరసింహారెడ్డి, ఉడుగు సందీప్గౌడ్, సయ్యద్ పాషా తదితరులు ఉన్నారు.



# బోథ్‌లో బీడీ కార్మికుల ఆందోళన

## నూతన పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్

**ఆదిలాబాద్, మహా:** తమకు నూతన పెన్షన్లు ఇవ్వాలంటూ బోథ్ నియోజకవర్గ కేంద్రంలో దాదాపు వెయ్యిమందికి పైగా బీడీ కార్మికులకు ధర్నాకు దిగారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ కి ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీలు చుట్టి అనారోగ్యాల బారిన పడుతూ ఎంత కష్టం అయినా చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామన్నారు. అయితే, తమలో చాలామందికి ఉండటానికి కనీసం ఇళ్ళు కూడా లేవంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి రావాల్సిన పెన్షన్ లు కూడా తమకు అందడం లేదని, గత ప్రభుత్వం కటాఫ్ తేదీని పెట్టి అన్యాయం చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దయతలచి పీఎఫ్ ఉన్న ప్రతీ బీడీ కార్మికురాలికి నూతన పెన్షన్ లు ఇవ్వాలని కోరారు. అలాగే బీడీ కార్మికులకు ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్లు సైతం మంజూరు చేయాలన్నారు.

# హరిణ వనస్థలిలో అగ్నిప్రమాదం..

## నిప్పపెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు.. వన్యప్రాణులకు తప్పిన ప్రమాదం



**ఎల్బీనగర్, జనవరి 7, మహా:** హరిణ వనస్థలి నేషనల్ పార్కులో అగ్నిప్రమాదం సంభవించింది. నాగోల్ పతుల్లాగూడ వైపు ముక్తీఘాట్ సమీపంలో పార్కులో మంటలు అంటుకోవడంతో అవి పెద్ద ఎత్తున వ్యాపించాయి. పార్కు కొంతమేర అంటుకోవడంతో స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు,ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేసి పూర్తిగా ఆర్పివేశారు. ఈ పార్కులో జింకలతోపాటు నెమళ్లు, అడవి పందులు, కుందేళ్ల తోపాటు ఇతర జంతువులు ఉంటాయి. ఈ ప్రమాదంలో వన్యప్రాణులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో ఫారెస్ట్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మొదట దట్టమైన పొగలు వ్యాపించి మంటలు పెద్ద ఎత్తున రావడంతో స్థానికులు బాయాందోళనకు గురయ్యారు. ఇది మూడవ ప్రమాదమని స్థానికులు చెబుతున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటిస్తున్నట్లు తెలిపారు. ఇదే విషయంపై ఫారెస్ట్ ఆఫీసర్ విద్యాసాగర్ స్పందిస్తూ ఈ ప్రమాదంలో వన్యప్రాణులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని సమాచారం అందిన వెంటనే స్పందించి ఫైర్ అధికారులతో కలిసి అక్కడికి చేరుకొని మంటలను ఆర్పేశామని చెప్పారు.

### రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడిగా బర్రె రాజ్ కుమార్

#### నియామక పత్రాన్ని అందచేసిన చల్లా నరసింహ రెడ్డి

**ఎల్బీనగర్, జనవరి 7, మహా:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామానికి చెందిన బర్రె రాజకుమార్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు చెల్లా నరసింహారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చల్లా నరసింహా రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ఇందిరమ్మ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరవేయాలని సూచించారు. అదేవిధంగా పార్టీ తీసుకువచ్చిన 6 గ్యారెంటీ లను ప్రజల వద్దకు విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు.

# డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో శిక్షణా శిబిరం




**ఆదిలాబాద్, మహా:** పిల్లలపై సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాల నేపథ్యంలో వారి హక్కులకు భంగం కలగకుండా పారాలీగల్ వలంటీర్స్ న్యాయపరమైన సేవలందించేందుకు ముందుకురావాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు సూచించారు. న్యాయ వ్యవస్థకు, బాధితులకు మధ్య వారధిలా వ్యవహరించాలన్నారు. నాల్సా ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో పారా లీగల్ వలంటీర్స్, ప్యానెల్ అడ్వకేట్లకు రెండు రోజులపాటు జరిగే శిక్షణ శిబిరాన్ని న్యాయమూర్తులతో కలిసి వారు ప్రారంభించారు. చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ స్కీమ్‌లో భాగంగా ఈ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. పిల్లల హక్కులను పరిరక్షిస్తూనే వాటికి భంగం కలిగిన సందర్భంలో లీగల్‌గా పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. దీనిపై పూర్తిస్థాయి అవగాహన కోసమే ఈ శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని కొద్దిమందికైనా న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలని ఆయన ఆకాంక్షించారు.

# జిన్నింగ్ మిల్‌లో పత్తి గటాన్ మీదపడి కూలి మృతి




**ఆదిలాబాద్, మహా:** బోథ్ మండల కేంద్రంలోని స్వప్న జిన్నింగ్ మిల్ లో విషాదం నెలకొంది. ఓ కూలి పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు ఆయనపై పత్తి గటాన్ పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ ఎల్ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ పట్టణంలోని కుర్షిద్ నగర్ కాలనీకి చెందిన గాయక్వాడ్ సంతరామ్(54) అనే వ్యక్తి గత 2 నెలలుగా స్థానిక స్వప్న జిన్నింగ్ లో కూలీగా పనిచేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో జిన్నింగ్ ఆవరణలో దీపక్ అనే మరో కూలితో కలిసి పత్తి గటాన్ లు ఒక క్రమంలో పెడుతుండగా ప్రమాదవశాత్తు 1.7 క్వింటాళ్ల బరువున్న గటాన్ సంతరామ్ పై పడింది. దీంతో ఆయన ముఖంపై, ఛాతిపై బలమైన గాయాలతో తీవ్ర రక్తస్రావం అయి స్పృహ కోల్పోయి పడిపోయాడు. వెంటనే అతన్ని స్థానిక ప్రభుత్వ అస్పత్రికి తరలించిగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య గాయకవాడ్ నీలాబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# ఏజెన్సీ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కోసం అటవీ అధికారులు సహకరించాలి



**ములుగు, మహా:** రాష్ట్రం అభివృద్ధి చెందిందంటే పట్టణాలు అభివృద్ధి చెందడమే కాదని, గ్రామాలలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించినప్పుడే సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం తాడ్వాయి మండలం కొడిశాల నుంచి పోచాపూర్(వి) వరకు రూ. 4.10 కోట్లతో, ఆర్అండ్‌బి రోడ్డు లింగాల నుండి బొల్లేపల్లి (వి) వరకు రూ. 4.10కోట్లతో, ఆర్ అండ్ బి రోడ్ పోచాపూర్ నుంచి బందాల వరకు రూ. 3.80 కోట్లతో బీటీ రోడ్లు, పోచాపూర్ లోని మినీ గురుకులంలో రూ. 40 లక్షల నిధులతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణానికి మంత్రి సీతక్క పీవో చిత్రా మిశ్రా, జిల్లా అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 13న మారుమూల గ్రామాల్లో పర్యటించిన సందర్భంలో ద్విచక్ర వాహనాలు సైతం వెళ్ళని పరిస్థితి ఉండడంతో ఎలాగైనా బీటీ రోడ్లు ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగిందని, రోడ్ల సౌకర్యం ఏర్పడినప్పుడే గిరిజనులకు సకాలంలో మెరుగైన వైద్యం అందుతుందన్నారు. కంటైనర్ హాస్పిటల్, పాఠశాల ఏర్పాటు చేయడంతో గ్రామస్తులకు సౌకర్యవంతంగా ఉందన్నారు. వీటిని ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాల్లోని మంత్రులు ఏజెన్సీ ప్రాంతాల్లో కంటైనర్ హాస్పిటల్, పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన బలరాం నాయక్, తాను కలిసి పసర లింగాల, పసర మేడారం రోడ్లను విస్తృత పరచడం జరిగిందని వివరించారు. కేంద్ర అటవీ శాఖ అధికారులు అటవీ ప్రాంతాల్లోని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా సానుకూలంగా స్పందించాలని, అడవులను కాపాడుకుంటూనే రోడ్ల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఐటీడీఏల బలోపేతానికి నిర్ణయం తీసుకున్నారని, దీనిలో భాగంగా ఐటీడీఏల పరిధిలోని గ్రామాలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని తెలిపారు. అనంతరం పోచాపుర్ లోని మినీ గురుకులంలో విద్యార్థులతో కలిసి నృత్యం చేశారు. అక్కడ విద్యార్థుల కొరకు మధ్యాహ్నం భోజనం తయారు చేస్తుండగా వంట గదిని మంత్రి పరిశీలించి మెనూ ప్రకారం రుచి కరమైన భోజనం పిల్లలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రమ్, పీఆర్ ఈ ఈ అజయ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశం, డీపీఓ దేవ్ రాజ్, ఆర్టీసీ డీఎం జోత్స్న, ప్రజాప్రతినిధులు, తహశీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ జాబ్ చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలి: మంత్రి సీతక్క

## చల్వాయిలో మెగా జాబ్ మేళాకు హాజరు



**ములుగు, మహా:** జిల్లాలోని నిరుద్యోగ యువత ప్రైవేటు రంగంలో ఉద్యోగ కల్పన కొనసాగిస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని, అనేక కష్టాలు పడుతూనే పైకి ఎదగాలని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయిలో గల పీఎస్ఆర్ గార్డెన్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఈజీ ఎంఎం సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని సీజీఎం స్పెషల్ కమిషనర్ సీఈవో బి.షఫీ ఉల్లా, కలెక్టర్ దివాకర టీఎస్, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పలు కంపెనీల సహకారంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. ఇదే తరహాలో గత సంవత్సరం జూలైలో జాబ్ మేళా నిర్వహించామని, జీవనోపాధి కోసం ప్రైవేటు ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు నిరుద్యోగులు కష్టపడాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే జిల్లా నుంచి 250మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందారన్నారు. కొంతమంది నిరుద్యోగులు ఉద్యోగ వేటలో ఉంటూ వ్యవసాయం, వ్యాపార రంగాలపై దృష్టి సారిస్తున్నారని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయల రుణాలను మంజూరు చేస్తోందన్నారు. ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన వారు నేడు అదే కంపెనీలకు సీఈఓగా కొనసాగుతున్నారని, వేతనాలు తక్కువ ఇస్తున్నారని నిరాశ చెందకుండా ముందుకు సాగాలన్నారు. తాను చిన్నతనం నుండే అనేక కష్టాలు ఇబ్బందులు పడి ఈ స్థాయికి ఎదిగానన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 800మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా మంగళవారం12,200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అవకాశాలు రాని వారు నిరాశ చెందకుండా పుస్తక పఠనం చేస్తూ వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. రానున్న రోజులలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం వివిధ కంపెనీలలో సెలెక్ట్ అయిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ పత్రాలను మంత్రి అందచేశారు. కాగా, మెగా జాబ్ మేళాలో 48 కంపెనీలకు గాను 12,220 ఖాళీలు ఉండగా 11 కంపెనీలు మేళాలో పాల్గొన్నాయి. 1245మంది యువత ఉద్యోగాల కోసం తమ పేర్లు నమోదు చేసుకోగా 101మంది ఆఫర్ లెటర్ అందుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలు కంపెనీలకు చెందిన సీఈఓలు, అదనపు కలెక్టర్ ఇంచార్జీ సంపత్ రావు, ఎల్ డీఎం జయప్రకాష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దేశానికి సేవలందించే సువర్ణావకాశం




## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూట్ మెంట్ అవగాహన సదస్సు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మహా:** దేశానికి సేవలందించడానికి ఆర్మీ ఉద్యోగం మంచి సువర్ణ అవకాశమని, ఎంతో బాధ్యత గలదని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్టీయూ భవనంలో మంగళవారం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూట్‌మెంట్ అవేర్నెస్ ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువతకు ఇదొక మంచి అవకాశమని, అగ్నివీర్ వాయు పథకాన్ని ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనవరి 7 నుంచి జనవరి 27 వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ పరీక్ష మార్చి 22న ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 01 జనవరి 2005 నుంచి 01 జులై 2008 మధ్య జన్మించిన అర్హత గల అవివాహిత స్త్రీ, పురుష అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, అగ్నివీర్, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నష్టాలకు బ్రేక్.. స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ఎంహెచ్‌పీవీ వైరస్ నేపథ్యంలో నిన్న భారీ నష్ట పోయిన సూచీలు మంగళవారం కోలుకున్నాయి. వైరస్‌తో ఎలాంటి ఆందోళనలు పడాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు సూచించిన వేళ.. మార్కెట్లు కాస్త కోలుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. సెన్సెక్స్ 78,019.80 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ప్రారంభంలోనే 422 పాయింట్లకుపైగా పెరిగింది. ఆ తర్వాత చివరి వరకు మార్కెట్లు లాభాల్లో ట్రేడయ్యాయి. ఇంట్రాడేలో 77,925.09 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 78,452.74 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 234.12 పాయింట్ల లాభంతో 78,199.11 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 91.85 పెరిగి.. 23,707.90 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,527 షేర్లు పెరగ్గా.. మరో 1,286 షేర్లు తగ్గుముఖం పట్టాయి. నిఫ్టీలో ఓఎన్‌జీసీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, ఐషర్ మోటార్స్, హీరో మోటోకార్ప్, ట్రెంట్ నష్టపోయాయి. సెక్టార్లలో ఐటి మినహా, ఆయిల్, గ్యాస్, రియాల్టీ, ఎనర్జీ, బ్యాంక్, మెటల్, ఫార్మా సూచీలు 0.5 నుంచి ఒకశాతం వరకు లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం, బీఎస్ఈ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.7 శాతం వరకు పెరిగాయి.





# రూ.6999లకే మోటో జీ 05 స్మార్ట్ ఫోన్.. ఇవీ స్పెషికేషన్స్..!

Moto G05 ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటో జీ05 ఫోన్‌ను భారత్ మార్కెట్లో మంగళవారం ఆవిష్కరించింది. మీడియాటెక్ హెలియో జీ68 ఎస్వోసీ ప్రాసెసర్ ఉంటుది. 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5200 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటుంది. 50 మెగా పిక్సెల్స్ మెయిన్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ చేయడానికి 8 మెగాపిక్సెల్ కెమెరా ఉంటుంది.

మోటో జీ05 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,999లకు సొంతం చేసుకోవచ్చు. ఫ్లిప్‌కార్ట్, మోటరోలాఇండియా. వెబ్ సైట్ ద్వారా సొంతం చేసుకోవచ్చు. ఈ నెల 13 నుంచి ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో లభిస్తాయి. ఫారెస్ట్ గ్రీన్, ఫ్లమ్ రెడ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. రిలయన్స్ జియో యూజర్లు కొనుగోలు చేస్తే రూ.2,000 క్యాష్ బ్యాక్, రూ.3000 వరకూ అదనపు ఓచర్ బెనిఫిట్లు, జియో యూజర్లు రూ.449 ప్రీపెయిడ్ ప్లాన్ పొందొచ్చు.

మోటో జీ05 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ ప్రొటెక్షన్ ఉంటాయి. మీడియాటెక్ హెలియో జీ81 ఎక్స్‌ట్రీమ్ ఎస్వోసీపై పని చేస్తుంది. వర్చువల్ ర్యామ్ మరో 12 జీబీ పొడిగించుకోవచ్చు. కానీ ఫోన్ స్టోరేజీ మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ పెంచుకోవచ్చు.ఆండ్రాయిడ్ 15 బేస్డ్ హెల్లో యూఐ స్కిన్ వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్.మోటో జీ05 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్షన్‌తోపాటు 6.67 అంగుళాల హెచ్‌డీ+ (720×1612 పిక్సెల్స్) ఎల్‌సీడీ స్క్రిన్ ఉంటుంది. 50 మెగా పిక్సెల్ మెయిన్ రేర్ కెమెరా విత్ క్వాడ్ పిక్సెల్ టెక్నాలజీ, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. మోటో జీ05 ఫోన్ 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5200 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. డ్యుయల్ 4జీ ఎల్‌టీఈ, బ్లూటూత్ 5.0, ఎఫ్ఎం రేడియో, జీపీఎస్, ఏజీపీఎస్,గ్లోనాస్ గెలీలియో, వైఫై, 3.5ఎంఎం ఆడియో జాక్స్, యూఎస్బీ టైప్ సీ పోర్ట్ ఉంటుంది. సెక్యూరిటీకోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటాయి.




# ఆర్బీఐ చేతికి 8 టన్నుల గోల్డ్

ముంబై, జనవరి 6: వివిధ దేశాల్లోని కేంద్రబ్యాంకులు వ్యూహాత్మకంగా పసిడి నిల్వలను పెంచుకుంటున్నాయి. గతేడాది నవంబర్ నెలలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్‌లు 53 టన్నుల గోల్డ్‌ను కొనుగోలు చేశాయి. దీంట్లో రిజర్వుబ్యాంక్ 8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజాగా వెల్లడించింది. యుద్ధాలు, అధిక ద్రవ్యోల్బణం, ఇతర సవాళ్లను అధిగమించడానికి ఆయా సెంట్రల్ బ్యాంకులను పసిడి నిల్వలను పెంచుకోవడానికి అధికప్రాధాన్యతనిస్తున్నాయి.

# వెయ్యి కోట్లతో చిప్‌ల తయారీ కేంద్రం

## రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన పీటీడబ్ల్యూ

**హైదరాబాద్ :** సెమీకండక్టర్ పరిశ్రమలకు అవసరమైన విడిభాగాలు, ఆటోమేషన్ పరికరాల తయారీ సంస్థ పీటీడబ్ల్యూ..హైదరాబాద్‌లో రూ.1,000 కోట్ల పెట్టుబడితో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయతలపెట్టిన ఉత్పాదక కేంద్రం మొదటి దశకు తాము సిద్ధంగా ఉన్నట్లు పీటీడబ్ల్యూ ఆసియా విభాగ ఎండీ టార్ స్టైన్ సెయ్ ఫ్రైడ్ పేర్కొన్నారు. ఈ యూనిట్ ఏర్పాటునకు సంబంధించి సోమవారం సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో ప్రత్యేకంగా సమావేశమై వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సెమీ కండక్టర్ (చిప్)ల తయారీ, దాని అనుబంధ పరిశ్రమలకు అనుకూల వాతావరణం హైదరాబాద్‌లో ఉన్నదని వెల్లడించారు. పరిశ్రమ ఏర్పాటు చేసే పక్షంలో ప్రభుత్వ విధానాల ప్రకారం రాయితీలు, ప్రోత్సాహకాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఇకడ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు కొదవ లేదని, సరైన ప్రతిపాదనలతో వస్తే తమ ఆహ్వానం ఎప్పటికీ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో సంస్థ స్థానిక భాగస్వామి బార్ ట్రానిక్స్ ఎండీ విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL





# ఢిల్లీలో ఈసారి కూడా విజయం మాదే

## మాజీ సీఎం కేజ్రీవాల్

**ఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేజ్రీవాల్ స్పందించారు. ఈ ఎన్నికల్లో ఆప్ దే విజయమంటూ ఆయన ఆకాంక్షించారు. ఈ ఎన్నికలు అభివృద్ధికి, అధికార దుర్వినియోగానికి మధ్య జరుగుతున్న బీకర పోరు అంటూ ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు సిద్ధం కావాలంటూ ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తాము చేసిన అభివృద్ధి పట్ల ఢిల్లీ ప్రజలు విశ్వాసం చూపుతరంటూ ఆయన ఆకాంక్షించారు. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా విజయం సాధిస్తామంటూ ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ వచ్చే నెల 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి, 8న ఫలితాలు విడుదల కానున్నాయి.

# నేపాల్‌లో భారీ భూకంపం

## రిక్టర్ స్కేల్ పై 7.1 తీవ్రతగా నమోదు.. ఉత్తర భారతంలోనూ ప్రకంపనలు



**ఢిల్లీ:** నేపాల్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. మంగళవారం కూడా మరోసారి అక్కడ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్ పై 7.1 తీవ్రతగా నమోదయ్యింది. ఆ తరువాత స్వల్ప తీవ్రతతో మరో రెండుసార్లు ప్రకంపణలు వచ్చాయి. కొన్ని క్షణాలపాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఖఠ్మండూతోపాటు చాలా ప్రాంతాల్లో ప్రజలు ఇండ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. అయితే, మొదటగా మంగళవారం ఉదయం 6.35 గంటలకు నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలో ఉన్న లబుచే ప్రాంతంలో భూమి కపించింది. టిబెట్‌లో రెండో అతిపెద్ద నగరమైన షిజాంగ్‌లో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ (ఎన్ సీఎస్) తెలిపింది. అనంతరం షిజాంగ్ ప్రాంతంలోనే మరో రెండుసార్లు భూమి కంపించిందని, వాటి తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.7, 4.9గా నమోదయిందని పేర్కొన్నారు. మరోవైపు భూకంప తీవ్రత ఉత్తర భారతాన్ని కూడా తాకింది. ఢిల్లీ ఎన్సీఆర్, అస్సాం, బీహార్, పశ్చిమబెంగాల్‌తోపాటు పలు ప్రాంతాల్లోనూ ప్రకంపణలు సంభవించాయి. బీహార్‌లో ఆందోళనకు గురైన ప్రజలు ఇండ్ల నుంచి బయటకు వచ్చారు. ఇక చైనా, భూటాన్, బంగ్లాదేశ్‌లోనూ కొంతవరకు భూమి కంపించింది. కాగా, గత ఐదేండ్లలో టిబెట్‌లోని షిగెట్స్ పట్టణంలో 29 సార్లు భూకంపం వచ్చింది. ఇవన్నీ 3 లేదా అంతకంటే ఎక్కవ తీవ్రతతో కూడుకున్నవని, 200 కిలోమీటర్ల లోతులో భూ ప్రకంపణలు చోటుచేసుకున్నాయని అక్కడి అధికారులు వెల్లడించారు. అయితే మంగళవారం ఉదయం సంభవించిన భూకంపంతో పోల్చితే ఇవన్నీ చాలా చిన్నవని వారు పేర్కొన్నారు.

# చైనాలో భూకంపం

## రెస్క్యూ ఆపరేషన్‌కు దేశాధ్యక్షుడు జిన్‌పింగ్ ఆదేశాలు



**బీజింగ్:** టిబెట్ కేంద్రంగా సంభవించిన భూకంపంలో భారీగా ప్రాణ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్.. రెస్క్యూ ఆపరేషన్ చేపట్టేందుకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. వాయవ్య చైనాలోని జీజాంగ్ ప్రాంతంలో భూమి కంపించింది. ఆ తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదు అయ్యింది. చైనా కమ్యూనిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ అయిన జీ జిన్‌పింగ్.. తన ఆదేశాల్లో మిలిటరీకి సూచనలు చేశారు. గాయపడ్డవారికి చికిత్స అందించాలన్నారు. భూకంపతో గందరగోళం ఏర్పడే ప్రమాదం ఉందని, సెకండరీ డిజాస్టర్స్ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత వ్యక్తులను సరైన రీతిలో రీసెటిల్ చేయాలన్నారు. ఎర్త్‌కేక్ మానిటరింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. భూకంపం వల్ల ఇప్పటి వరకు 53 మంది మరణించినట్లు తెలుస్తోంది. మరో 62 మంది గాయపడ్డారు. తీవ్ర స్థాయిలో వచ్చిన భూకంపం వల్ల.. నేపాల్ రాజధాని ఖాట్మాండులో ప్రకంపనలు నమోదు అయ్యాయి. అనేక మంది ఇండ్ల నుంచి రోడ్డు మీదకు పరుగులు తీశారు. 2015, ఏప్రిల్ 25వ తేదీ నేపాల్ కేంద్రంగా భారీ భూకంపం వచ్చిన విషయం తెలిసిందే. 7.6 తీవ్రతతో వచ్చిన ఆ నాటి భూకంపంలో వేలాది మంది నేపాలీలు మరణించారు.

# ట్రంప్ విక్టరీని ధ్రువీకరించిన అమెరికా కాంగ్రెస్

## ఈ నెల 20న యూఎస్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం

### భారీగా ఏర్పాట్లు చేస్తున్న అధికారులు



**అమెరికా:** ఇటీవలే జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నెల 20న ఆయన యూఎస్ 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగానే ట్రంప్ ఎన్నికను అమెరికా కాంగ్రెస్ తాజాగా ధ్రువీకరించింది. కాగా, 2020 నాటి నవంబర్ ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ చేతిలో డొనాల్డ్ ట్రంప్ ఓడిపోయిన విషయం తెలిసిందే. ఆ తరువాత బైడెన్ ఎన్నికను ధ్రువీకరించేందుకు నిర్వహించిన సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. బైడెన్ గెలుపును ధ్రువీకరించేందుకు యూఎస్ కాంగ్రెస్ సమావేశమైన క్యాపిటల్ భవనంలోకి వేలాది మంది ట్రంప్ మద్దతుదారులు చొచ్చుకెళ్లి బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం ఈసారి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. పటిష్ఠ బందోబస్తు నడుమ పార్లమెంట్ ఉమ్మడి సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో ప్రతి రాష్ట్రం నుంచి వచ్చిన ఓట్లను లెక్కించారు. మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్క్ 270 కాగా.. డొనాల్డ్ ట్రంప్‌కు 312, కమలా హారిస్‌కు 226 ఓట్లు వచ్చాయి. ఈ సమావేశానికి ప్రస్తుత ఉపాధ్యక్షురాలు, డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా బరిలోకి దిగి ట్రంప్ చేతిలో ఓటమిపాలైన కమలా హారిస్ అధ్యక్షత వహించారు. హారిసే ట్రంప్ గెలుపును అధికారికంగా ధ్రువీకరించారు. నవంబర్ 5 నాటి ఫలితాలను ధ్రువీకరించడంపై ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. ఇదో బిగ్ మూమెంట్ అంటూ సోషల్ మీడియాలో ఆయన పోస్టు పెట్టారు. ఇక ఇదే సమావేశంలో అమెరికాకు కాబోయే ఉపాధ్యక్షుడి ఎన్నికపై కూడా కమలా హారిస్ ప్రకటన చేశారు. ట్రంప్ రన్నింగ్ మేట్, ఒహియో సెనెటర్ జేడీ వాన్స్‌కు 312 ఓట్లు వచ్చినట్లు ఈ సందర్భంగా ప్రకటించారు.

# ఫిబ్రవరి 5న యూపీ, తమిళనాడులో ఉప ఎన్నికలు

**ఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతోపాటే యూపీ, తమిళనాడు రాష్ట్రాల్లో రెండు స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా పేర్కొంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతోపాటే ఉత్తరప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న మిల్కిపూర్ అసెంబ్లీ స్థానానికి, తమిళనాడులో ఖాళీగా ఉన్న ఈరోడ్ అసెంబ్లీ స్థానానికి కూడా ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఈసీ తెలిపింది. ఫలితాలు కూడా అదే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతోపాటు ఫిబ్రవరి 8న వెల్లడించినట్లు స్పష్టం చేసింది.




# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

## ఫిబ్రవరి 5న పోలింగ్, 8న ఫలితాలు.. వివరాలు వెల్లడించిన సీఈసీ రాజీవ్ కుమార్


### ఇదే నా చివరి ఎన్నికల ప్రెస్ కాన్ఫరెన్స్ అంటూ వ్యాఖ్య

**ఢిల్లీ:** ఢిల్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా ప్రకటించింది. ఈ మేరకు ఈసీ కమిషనర్ రాజీవ్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సంబంధించి ఈ నెల 10న నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ జనవరి 17 అని తెలిపారు. మరుసటి రోజే స్క్రూటీని జరుగుతుందన్నారు. ఒక విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్, 8న ఫలితాలు వెల్లడిస్తామంటూ ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సీఈసీగా ఇదే తన చివరి ఎన్నికల మీడియా సమావేశమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా త్వరలోనే ఆయన పదవీకాలం ముగిస్తుందని చెప్పారు. రాజీవ్ కుమార్ ఈ ఏడాది ఫిబ్రవరిలో పదవీ విరమణ చేయనున్నారు. విలేకరుల సమావేశంలో ఈవీఎంలతోపాటు అదనపు ఓట్ల వరకు ఎన్నికల కమిషన్‌పై వచ్చిన ఆరోపణలపై ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. కాగా, రాజీవ్ కుమార్ 15 మే 2024న 25వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.



# భద్రతపై ఫోకస్ పెట్టిన సల్మాన్ ఖాన్.. ఇంటికి బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్..

గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపుల నేపథ్యంలో బాలీవుడ్ స్టార్ నటుడు సల్మాన్ ఖాన్ తన భద్రతపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఇప్పటికే బుల్లెట్ ప్రూఫ్ కారును కొనుగోలు చేసిన ఈ సల్లూ భాయ్ తాజాగా తన ఇంటి భద్రతను పటిష్టపర్చుకుంటున్నారు. ఇందులో భాగంగానే ముంబై బాంద్రా ప్రాంతంలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్స్ వద్ద సెక్యూరిటీని పెంచుకుంటున్నారు. తాజాగా సల్మాన్ ఇంటి బాల్కనీకి ఓ బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్‌ని ఏర్పాటు చేశారు. అంతేకాదు అపార్ట్‌మెంట్ చుట్టుపక్కల ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే గుర్తించేందుకు హై రిజల్యూషన్ కలిగిన సీసీటీవీ కెమెరాలతోపాటు హైటెక్ సెక్యూరిటీ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఇద్దరు కార్మికులు సల్మాన్ ఇంటి బాల్కనీకి బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్ అమరుస్తున్న వీడియో ఒకటి తాజాగా బయటకు వచ్చింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. 1998 కృష్ణ జింక కేసు నుంచి సల్మాన్ ఖాన్.. లారెన్స్ బిష్ణోయ్ గాంగ్ టార్గెట్ జాబితాలో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. ఈ గ్యాంగ్ నుంచి సల్మాన్ అనేక సార్లు హత్య బెదిరింపులు ఎదుర్కొన్నాడు. గతేడాది ఏప్రిల్‌లో గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద కాల్పుల ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. మోటారు బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు సల్మాన్ ఇంటి ముందు నాలుగు రౌండ్లు కాల్పులు జరిపి అక్కడి నుంచి పరారయ్యారు. ఇక ఈ కేసును దర్యాప్తు చేస్తున్న క్రమంలోనే జూన్‌లో మరోసారి సల్మాన్ హత్యకు కుట్ర జరిగింది. పన్వేల్ ఫామ్‌హౌస్ నుంచి ఇంటికి వెళ్తున్న మార్గంలో సల్మాన్‌పై దాడి చేయాలని ఈ గ్యాంగ్ ప్లాన్ చేసినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు వరుస హత్య బెదిరింపుల నేపథ్యంలో సల్మాన్ పూర్తి భద్రతా వలయంలో ఉన్నారు. సినిమాల విషయానికొస్తే.. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం సికిందర్‌లో నటిస్తున్నారు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో ఈ సినిమా రాబోతుందని ఇన్‌సైడ్ టాక్.





## నాకు తప్ప అందరికి క్రెడిట్ ఇస్తారు

### ఎస్‌కే 25 గురించి శివకార్తికేయన్ ఏమన్నాడంటే..?

కోలీవుడ్ యాక్టర్ శివకార్తికేయన్ గతేడాది అమరన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్నాడని తెలిసిందే ఈ మూవీ సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్న శివకార్తికేయన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఒకటి సుధా కొంగర డైరెక్షన్‌లో రాబోతున్న పీరియాడిక్ ఫిల్మ్ ఎస్‌కే 25. తాజాగా హాలీవుడ్ రిపోర్టర్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు శివకార్తికేయన్. ఎస్‌కే25 గురించి చెబుతూ.. ప్రోమో షూట్ పూర్తయిందన్నాడు. జయం రవి సార్ విలన్‌గా నటించడం సంతోషంగా ఉంది. ఇది చాలా పవర్ ఫుల్ రోల్. నేను కాలేజీ రోజుల్లో జయం రవి సార్ సినిమాలు చాలా చూశా. ఆయన సీనియర్. మేమిద్దరం ఫైట్ చేయబోతున్నామంటే ఎక్జయిటింగ్‌గా ఉందన్నాడు. అంతేకాదు ప్రోమో షూట్ రెండు రోజుల క్రితమే పూర్తయింది. ప్రస్తుతం చిత్రీకరణ కొనసాగుతుందని చెప్పాడు. మురుగదాస్‌తో చేస్తున్న ఎస్‌కే 23 షూటింగ్ 90 శాతం పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయి. సికిందర్ పూర్తయిన తర్వాత మురుగదాస్ సార్ వచ్చాక టైటిల్ అనౌన్స్‌మెంట్ చేస్తాం. ఇది కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్. కానీ రెగ్యులర్ జోనర్ కాదన్నాడు శివకార్తికేయన్. సినిమా హిట్, ఫ్లాప్ గురించి మాట్లాడుతూ.. సినిమా ఫెయిల్ అయితే నాపై దాడి చేస్తారు.. కానీ సినిమా సక్సెస్ అయితే నాకు తప్ప అందరికి క్రెడిట్ ఇస్తారు.. సక్సెస్‌కు నేను ఒక్కడినే బాధ్యుడిని అని చెప్పను.. కానీ సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తాను.. ఎందుకంటే నేను నా ఫెయిల్యూర్ బాధ్యత తీసుకుంటానని చెప్పుకొచ్చాడు.




## గేమ్ ఛేంజర్ నుంచి మెలోడీ సాంగ్..

# అలికి పూసిన అరుగు మీద

మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ గేమ్ ఛేంజర్ మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా వస్తుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. దిగ్గజ దర్శకుడు శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకున్నాయి. అయితే తాజాగా ఈ మూవీ నుంచి మెలోడి సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. ”అలికి పూసిన అరుగు మీద కలికి సుందరినై కూసుంటే పలకరించవేంది ఓ దొర. చిలక ముక్కు చిన్ని నా దొరా”. అంటూ ఈ మెలోడి ఉండగా.. రామ్ చరణ్ అంజలిపై ఈ పాటను చిత్రీకరించినట్లు తెలుస్తుంది. ఈ పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించగా.. థమన్, ఎస్ రోషిని జేకేవీ కలిసి పాడారు. థమన్ సంగీతం అందించాడు. ఇప్పటికే జరగండి.. జరగండి, ధోప్, రా మచ్చా సాంగ్‌లతో దూసుకుపోతున్న ఈ చిత్రంకి మెలోడి జత కావడంతో సూపర్ హిట్ కాయం అంటున్నారు అభిమానులు.

## ఆస్కార్స్ 2025.. ఉత్తమ చిత్రం కేటగిరీలో

# ఐదు భారతీయ సినిమాలివే..!

97వ అకాడమీ అవార్డ్స్ ఈవెంట్‌కు కేవలం రెండు నెలల సమయం ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఈ ఏడాది ఆస్కార్‌లకు అర్హత సాధించిన 323 చలన చిత్రాల జాబితాను ప్రకటించింది. వీటిలో 207 సినిమాలు ప్రతిష్టాత్మకమైన ఉత్తమ చిత్రం కేటగిరీలో అర్హత సాధించాయి. ఈ జాబితాలో ఐదు భారతీయ సినిమాలు అర్హత సాధించడం విశేషం.

### భారతీయ సినిమాల జాబితా..

**కంగువ (తమిళం)**
**ఆడుజీవితం (ది గోట్ లైఫ్)-హిందీ**
**సంతోష్ (హిందీ)**
**స్వతంత్ర్య వీర్ సావర్కర్ (హిందీ)**
**All We Imagine as Light ( మలయాళం-హిందీ)**
**Girls will be Girls (హిందీ-ఇంగ్లీష్)**

ఈ నామినేషన్లకు ఓటింగ్ రేపటి నుంచి షురూ కానుంది. ఈ ప్రక్రియ జనవరి 12 వరకు ముగియనుంది. అకాడమీ ఫైనల్ నామినేషన్స్‌ను జనవరి 17న ప్రకటించనుంది. 97వ ఆస్కార్ అవార్డ్ ఈవెంట్ 2025 మార్చి 2న Ovation Hollywoodలోని డాల్బీ థియేటర్‌లో జరుగనుంది. మరి ఈ జాబితా నుంచి ఏ సినిమా అయినా ఫైనల్ నామినేషన్‌లో చోటు సంపాదించుకుంటుందా..? అని భారతీయ సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.






## రెండంచెల టెస్టు విధానంపై అగ్రజట్ల సుముఖత..

### ఐసీసీ ముందడుగు వేస్తుందా?

**దుబాయ్:** టెస్టు క్రికెట్‌ను మరింత జనరంజకంగా మార్చేందుకు ఐసీసీ కీలక అడుగులు వేస్తుందా? ఇటీవలే భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు రికార్డు స్థాయిలో ప్రేక్షకులు హాజరైన నేపథ్యంలో టెస్టులలో రెండంచెల (టూ టైర్) విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రచిస్తుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రపంచ క్రికెట్‌లో అగ్రశ్రేణి బోర్డులుగా వెలుగొందుతున్న బీసీసీఐ, ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ), క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ఇందుకు సుముఖంగా ఉన్నట్టు ప్రముఖ ఆస్ట్రేలియా పత్రిక 'ది ఏజ్'లో కథనం ప్రచురితమైంది. ఇదే విషయమై ఐసీసీ చైర్మన్ జై షా త్వరలోనే సీఏ చీఫ్ మైక్ బేయిర్డ్‌తో పాటు ఈసీబీ అధ్యక్షుడు రిచర్డ్ థాంప్సన్ చర్చించనున్నట్టు సమాచారం. ప్రస్తుత ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్ (ఎఫ్‌టీపీ) 2027 ముగిసిన వెంటనే టెస్టులలో రెండంచెల విధానాన్ని అమలుచేయాలని యోచిస్తున్నట్టు వినికిడి. మెల్‌బోర్న్ టెస్టుకు ప్రేక్షకులు పోటెత్తిన తర్వాత భారత మాజీ క్రికెటర్ రవిశాస్త్రి సైతం ఈ విధానాన్ని అమలు చేయాలని నొక్కిచెప్పాడు. దీని ప్రకారం టెస్టులలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్ వంటి జట్ల మధ్య ఎక్కువ మ్యాచ్‌లు జరగాలి. చిన్న జైట్లైన జింబాబ్వే, అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ వంటి టీమ్‌లు తమలో తాము తలపడుతూ.. ఈ గ్రూప్ నుంచి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచే జట్టుకు టైర్ 1 విభాగంలో చోటు కల్పించాలి.

## రోహిత్, విరాట్‌కు మద్దతు ప్రకటించిన యువరాజ్ సింగ్..!



ఆస్ట్రేలియా వేదికగా జరిగిన బోర్డర్‌గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో ఓటమి తర్వాత టీమిండియా ఆటగాళ్లపై మాజీలతో పాటు అభిమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేలవమైన ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న ఆటగాళ్లకు మాజీ ఆటగాడు యువరాజ్ సింగ్ మద్దతుగా నిలిచాడు. రోహిత్ శర్మ, విరాట్‌పైనే విమర్శలు చేయడం సరికాదన్నారు. గత కొన్ని నెలలుగా టెస్టు ఫార్మాట్‌లో భారత్ ఓడిపోతూ వస్తున్నది. న్యూజిలాండ్‌పై స్వదేశంలో టీమిండియా 03 తేడాతో ఘోరంగా పరాజయం పాలైంది. స్వదేశంలో మూడు అంతకంటే ఎక్కువ టెస్టుల్లో భారత్‌కు ఇదే తొలిసారి క్లీన్‌స్వీప్. అదే సమయంలో పదేళ్ల తర్వాత బోర్డర్‌గవాస్కర్ సిరీస్‌లో భారత్ 13 తేడాతో ఓటమిపాలైంది. రెండు సిరీస్‌లో ఓటమికి బ్యాటింగ్‌లో రాణించకపోవడమే కారణమని మాజీలు ఆరోపించారు. ముఖ్యంగా రోహిత్, కోహ్లీని లక్ష్యంగా చేసుకున్నారు. యువరాజ్ మాట్లాడుతూ.. తన వరకైతే న్యూజిలాండ్‌తో టెస్టుల్లో ఓడిపోవడం మరింత బాధాకరమని పేర్కొన్నారు. స్వదేశంలో 30 తేడాతో సరికాదన్నారు. ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోవడం ఇప్పటికీ ఆమోదయోగ్యమైందేనని.. ఎందుకంటే గతంలో రెండుసార్లు గెలిచారని.. ఈ సారి దురదృష్టవశాత్తు టీమిండియా ఓడిపోయిందన్నారు. గత కొన్నేళ్లుగా ఆస్ట్రేలియా జట్టు ఆధిపత్యం కొనసాగిస్తుందని.. ఇది తన అభిప్రాయమని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో కోహ్లీ సెంచరీ చేసినా.. తొమ్మిది ఇన్నింగ్స్‌లో కలిపి 190 పరుగులు మాత్రమే చేశాడు. రోహిత్ శర్మ ఐదు ఇన్నింగ్స్‌లో 31 పరుగులు మాత్రమే చేశాడు. వీరిద్దరిపైనే విమర్శలు చేయడం అన్యాయమని యూవీ పేర్కొన్నారు. గతంలో వారిద్దరు సాధించిన విజయాలను మర్చిపోతున్నారని.. ఈ కాలపు గొప్ప క్రికెటర్లలో ఉన్నారన్నారు. రాబోయే రోజుల్లో భారత్ బలంగా పునరాగమనం చేస్తుందని స్పష్టం చేశారు. రోహిత్, కోహ్లీతో పాటు హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌పై తనకు పూర్తి నమ్మకం తెలిపాడు. సిడ్నీ టెస్టు నుంచి రోహిత్ శర్మ తప్పుకోవడంపై యూవీ ప్రశంసించాడు. మ్యాచ్ నుంచి తప్పుకోవడం చాలా పెద్ద విషయమని.. గతంలో కెప్టెన్ దూరం మ్యాచ్‌కు దూరంగా ఉండడం తాను ఎప్పుడూ చూడలేదని తెలిపాడు. తనకంటే ముందు జట్టును నిలబెట్టడమే రోహిత్ శర్మ గొప్పదమని పేర్కొన్నారు. అతను గొప్ప కెప్టెన్ అని.. మనం గెలిచినా.. ఓడియా అతను గొప్ప కెప్టెన్‌గా మిగిలిపోతాడని పేర్కొన్నారు. రోహిత్ కెప్టెన్సీలోనే వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఆడామని.. టీ20 ప్రపంచకప్ గెలిచామని గుర్తు చేశాడు యూవీ. జట్టు ప్రదర్శనను విశ్లేషిస్తూ విమర్శకులు సంయమనం పాటించాలని యూవీ సూచించాడు.



సుదీర్ఘ క్రికెట్ చరిత్రను ఒకసారి నిశితంగా పరిశీలిస్తే.. దిగ్గజ ప్లేయర్లు అద్భుత ఆటతీరుతో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రత్యర్థి బౌలర్లకు పట్టపగలే చుక్కలు చూపిస్తూ కలలోకి వచ్చేలా చేశారు. 1998లో సచిన్ టెండూల్కర్, 2003లో రికీ పాంటింగ్, 2016లో విరాట్ కోహ్లీ ఒక ఊపు ఊపారు. ఆకాశమే హద్దు అన్నట్లు చెలరెగుతూ పరుగుల పండగ చేసుకున్నారు. ఈ ముగ్గురు బ్యాటర్లు అయితే మనం ఇప్పుడు చెప్పకోబోయేది బ్యాటర్లకు దడ పుట్టించిన భారత పేస్‌గన్ జస్‌ప్రీత్ బుమ్రా గురించి. తాజాగా ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఏకంగా 32 వికెట్లతో ఎవరికి అందనంత ఎత్తులో నిలిచాడు. ఆస్ట్రేలియా బ్యాటర్లను అనామకులుగా మార్చుతూ పేస్ పిచ్‌లపై బెబ్బులిలా గర్జించాడు. 2024లో టెస్టుల్లో 71 వికెట్లు పడగొట్టిన బుమ్రా నంబర్‌వన్ బౌలర్‌గా నిలిచాడు.

భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా గురించి చెప్పకోబోయే ముందు రెండు మాటలు పరిశీలించాలి. ఇటీవలే ముగిసిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా ప్రదర్శనను మనం ప్రత్యక్షంగా చూశాం. బ్యాటర్లు ఘోరంగా విఫలమైన వేళ భారాన్ని మొత్తం తన భుజ స్కంధాలపై మోస్తూ ఆసీస్ గడ్డపై బుమ్రా వికెట్లు నేలకూల్చాడు. ప్రపంచంలోనే వేగవంతమైన పిచ్‌పై పేరుగాంచిన పెర్త్‌లో మొదలైన బుమ్రా వికెట్ల జోరు ఆఖరిదైన సిడ్నీ వరకు దిగ్విజయంగా కొనసాగింది. వేదిక ఏదైనా వికెట్ల వేట విరామం లేకుండా పోయింది. పెర్త్‌లో విజయంతో ముచ్చటగా మూడోసారి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ భారత్‌దే అనుకున్నారు. అంతలా బుమ్రా అద్భుత బౌలింగ్ ప్రదర్శన కొనసాగింది.

## ఒకే ఒక్కడు.. బ్యాటర్లకు దడ పుట్టించిన

# భారత పేస్‌గన్!

### దిగ్గజాల ప్రశంసలు

ఆస్ట్రేలియా పేస్ దిగ్గజం గ్లెన్ మెక్‌గ్రాత్.. బుమ్రాపై ప్రశంసలు కురిపిస్తూ ఇలా అన్నాడు. 'బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా గనుక లేకపోయింటే సిరీస్ పూర్తిగా ఏకపక్షమయ్యేది. ఆసీస్‌పై బుమ్రా అంతలా ప్రభావం చూపించాడు. నిప్పులు చెరిగే బంతులతో వికెట్లు నేలకూల్చి భారత్‌ను పోటీలోకి తీసుకొచ్చాడు. బుమ్రా లేకపోతే భారత్ ఈ మాత్రం పోటీనైనా ఇచ్చి ఉండేది కాదు. వైవిధ్యమైన యాక్షన్‌తో బంతిని ఇరువైపులా స్వింగ్ చేయడంలో బుమ్రా ఆరితేరాడు. ప్రపంచక్రికెట్‌లో బుమ్రా ఓ అరుదైన బౌలర్. అతని గురించి ఎంత చెప్పకున్న తక్కువే' అని అన్నాడు. మరోవైపు ఒంటిచేత్తో ఆసీస్‌కు ఎన్నో చిరస్మరణీయ విజయాలందించిన రికీ పాంటింగ్ స్పందిస్తూ 'ఇప్పటి వరకు నేను చూసిన అత్యుత్తమ బౌలింగ్ ఇది. సిరీస్‌లో చాలా వరకు పేస్ బౌలర్లకు పిచ్‌లు సహకరించాయి. మిగతా బౌలర్లతో పోలిస్తే బుమ్రా బౌలింగ్ చేస్తున్నప్పుడు బ్యాటింగ్ చేయడం చాలా కష్టమనిపించింది. ఒక రకంగా ఆసీస్ టాపార్డర్ బ్యాటర్లను దాదాపు సిరీస్ మొత్తంగా బుమ్రా అనామకులుగా మార్చేశాడు. అంతలా అతని ప్రభావం కనిపించింది. ఐదు టెస్టుల్లో 13.06 సగటుతో 32 వికెట్లు తీయడమంటే సాధారణ విషయం కాదు' అని అన్నాడు.

### బుమ్రా ది గ్రేట్..

పై రెండు ప్రశంసలు చాలు.. బుమ్రా ఎంతలా భారత జట్టును ముందుకు నడిపించాడో. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ద్వారా బుమ్రా బౌలింగ్‌లో ఎవరెస్ట్ అంత ఎత్తు ఎదిగాడని చెప్పొచ్చు. ఇది కేవలం టెస్టులకే పరిమితం కాలేదు. గతేడాది ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్ గెలువడంలోనూ బుమ్రాదే కీలక పాత్ర. 11.8 సగటుతో 15 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు.

## ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడొద్దు.. ఈసీబీని కోరిన ఇంగ్లండ్ ఎంపీలు



**లండన్:** ఫిబ్రవరిలో చాంపియన్స్ ట్రోఫీ జరగనున్న విషయం తెలిసిందే. అయితే ఆ టోర్నీలో ఆఫ్ఘనిస్తాన్‌తో మ్యాచ్ ఆడవద్దు అని ఇంగ్లండ్ రాజకీయవేత్తలు తీర్మానించారు. సుమారు 160 మంది నేతలు ఓ లేఖపై సంతకం చేశారు. మహిళల హక్కులపై ఆంక్షలు విధిస్తున్న తాలిబన్ ప్రభుత్వ ఆగడాలను అడ్డుకునేందుకు ఈ చర్య తీసుకోవాలని రాజకీయవేత్తలు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డును కోరారు. దీనిలో భాగంగానే ఫిబ్రవరి 26వ తేదీన లాహోర్‌లో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లండ్ మధ్య జరిగే మ్యాచ్‌ను బహిష్కరించాలని కోరారు. 2021లో తాలిబన్లు అధికారం దక్కించుకున్న తర్వాత ఆఫ్ఘనిస్తాన్‌లో మహిళల ప్రాతినిధ్యం పూర్తిగా తగ్గిపోయిందని, ఐసీసీ రూల్స్‌కు తగినట్లు ఆఫ్ఘన్ క్రికెట్ బోర్డు ఉండడం లేదన్నారు. పురుషుల క్రికెట్ జట్టు ఆఫ్ఘనిస్తాన్‌తో ఆడుతున్న నేపథ్యంలో.. ఆ మ్యాచ్‌ను బహిష్కరించాలని యూకే పార్లమెంట్‌లో తీర్మానించారు. లేబర్ పార్టీ ఎంపీ టోనియా ఆంటోనియాజ్ రాసిన లేఖపై మిగితా ఎంపీలు సంతకం చేశారు. ఈసీబీ చీఫ్ రిచర్డ్ గౌల్డ్‌కు ఆ లేఖను పంపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com